జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 255 విశాఖపట్నం | సోమవారం 15 మే 2023 | 8 పేజీలు | వెల : 5.00

కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.

## ఢిల్లీకి చేరిన కర్ణాటక సీఎం పంచాయితీ..

# సిద్దరామయ్యనా ! ..డీకే శివకుమారా..!



కర్ణాటక: కర్ణాటక సీఎం అభ్యర్థి ఎంపిక పంచాయితీ ఢిల్లీకి చేరింది. సీఎం రేసులో ఉన్న డీకే శివకుమార్, సిద్దరామయ్యలను మే 15న ఢిల్లీకి రావాలని కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశించింది. రాహుల్, ఖర్గే చర్చించిన తరువాత కర్ణాటక సీఎం అభ్యర్థిపై నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. మే 15 లేదా మే 16 తేదీల్లో సీఎం అభ్యర్థిని ఖరారు చేసే అవకాశం ఉంది. అయితే సీఎల్పీ భేటీలో ముఖ్యమంత్రి అభ్యర్థిని అధిష్ఠానమే ప్రకటించాలని ఎమ్మెల్యేలు ఏకగ్రీవ తీర్మానం చేశారు. బెంగుళూరులోని శాంగ్రిల్లా హోటల్ లో సీఎల్పీ భేటీ జరిగింది. ముఖాముఖీగా ఎమ్మెల్యేల అభిప్రాయాలను తీసుకున్నారు. కాంగ్రెస్ అధిష్టానం నియమించిన పరిశీలకుల సమక్షంలో ఎమ్మెల్యేల అభిప్రాయాలను సేకరించారు. ఎమ్మెల్యేల అభిప్రాయాలను పరిశీలకులు తీసుకుని హైకమాండ్‌కు నివేదించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కేంద్ర మాజీ హోంమంత్రి సుశీల్ కుమార్ షిండే, జితేంద్ర సింగ్, దీపక్ బబారియాలను పరిశీలకులుగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నియమించారు. మొదట డీకే శివకుమార్.. సిద్దరామయ్యతో విడివిడిగా సమావేశమైన పరిశీలకులు తరువాత ఇద్దరితో కలిసి చర్చించారు. ఖర్గే నిర్ణయానికి కట్టుబడి ఉండాలని వేణుగోపాల్ సూచించారు. మీటింగ్ జరుగుతున్న సమయంలో ఇరు వర్గాల కార్యకర్తలు బయట నినాదాలు చేశారు.

## వారి కృషి అభినందనీయం..


### ఢిల్లీలో జనశక్తి ఎగ్జిబిషన్‌ను సందర్శించిన ప్రధాని మోడీ..



ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం ఢిల్లీలోని నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడరన్ ఆర్ట్‌ని సందర్శించి జనశక్తి ప్రదర్శనను వీక్షించారు. ప్రధాని మోదీ మన్ కీ బాత్‌లో ప్రస్తావించిన పరిశుభ్రత, నీటి సంరక్షణ, వ్యవసాయం, అంతరిక్షం, ఈశాన్య ప్రాంతం, మహిళా సాధికారత, యోగా, ఆయుర్వేదం వంటి అంశాలపై ప్రముఖ భారతీయ కళాకారుల రూపొందించిన టాప్ పెయింటిగ్స్ ను వీక్షించారు. ఆర్టిస్ట్ మాధవి పరేఖ్, అతుల్ దోడియా, పద్మశ్రీ అవార్డు గ్రహీత పరేష్ మైతీ, సమకాలీన కళాకారుడు ఈరన్న జీఆర్, జగన్నాథ్ పాండాతో సహా పలువురు కళాకారులు.. జనశక్తికి తమ కళాఖండాలను అందించారు. అయితే, తమ సృజనాత్మకతతో ప్రదర్శనను సుసంపన్నం చేసిన కళాకారులందరి కృషిని ప్రధాని మోడీ ట్విటర్‌లో షేర్ చేసి.. అభినందించారు.

## నిప్పుల కుంపటిలా రాష్ట్రం..

### సెగలు కక్కుతున్న భానుడు



హైదరాబాద్, : రోజు రోజుకు ఎండలు మండిపోతుండడంతో రాష్ట్రం నిప్పుల కుంపటిని తలపిస్తోంది. వారం క్రితం వరకు అకాల వర్షాలతో నడు వేసవిలో వానాకాలాన్ని తలపించిన వాతావరణంలో నాలుగు రోజులుగా అనూహ్య మార్పులు చోటుచేసుకుంటున్నాయి. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భానుడు సెగలు కక్కాడు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు లేని స్థాయిలో పలు జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావవరణశాఖ అధికారులు చెబుతున్నారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకూ నమోదుకానంతగా రికార్డుస్థాయిలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం 10 గంటల నుండే భానుడి ప్రతాపం మొదలవుతోంది. సాయంత్రం 5 గంటల వరకు కాలు బయటపెట్టలేని పరిస్థితులు రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్నాయి. కరీంనగర్, జగితీఆల, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రతలు గరిష్టస్థాయికి చేరుకున్నాయి ప్రతి రోజూ ఈ జిల్లాల్లో 45 డిగ్రీలపైనే పగటి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదివారం పలు జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వాతావరణశాఖ వెల్లడించింది. మంచిర్యాల జిల్లా కొండాపూర్‌లో గరిష్టంగా 45.9 డిగ్రీలు, జన్నారంలో 45.8, జగిత్యాల జిల్లా జైనాలో 45.5, కొమురంభీం ఆసీఫాబాద్ కెరమెరిలో 45.4 డిగ్రీలు, నిజామాబాద్ జిల్లా ముప్కల్‌లో 45.1, నల్గొండ జిల్లా పజ్జూరులో 45, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గరిమెల్లపాడులో 44.9, ములుగు జిల్లా తాడ్వాయిలో 44.8 డిగ్రీలు, ఆదిలాబాద్ జిల్లా అర్లి(టీ)లో 44.8, పెద్దపల్లి జిల్లా శ్రీరాంపూర్‌లో 44.8, కరీంనగర్ జిల్లా గంగిపల్లిలో 44.8 డిగ్రీలు, నిర్మల్ జిల్లా బుట్టాపూర్‌లో 44.7 డిగ్రీల మేర గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## ఏపీలో క్లైమాక్స్‌కు చేరిన పొత్తుల వ్యవహారం..

# బీజేపీ ఆలోచన మారుతోందా?




అమరావతి: అనుమానాలు తొలిగిపోతున్నాయి. డౌట్లపై క్లారిటీ వస్తోంది. టైమ్ గడుస్తున్న కొద్దీ పిక్చర్ క్లియర్ అవుతోంది. ఏపీలో పొత్తుపొడుపుల కథ చిత్రమ్ క్లైమాక్స్‌కు చేరుకున్నట్లే కనిపిస్తోంది. కర్నాటక రిజల్ట్స్ తర్వాత బీజేపీ ఆలోచన కూడా మారుతోందా?. పవన్ పెట్టిన ప్రతిపాదనకు త్వరలోనే గ్రీన్‌సిగ్నల్ లభిస్తుందా? వచ్చే ఎన్నికల్లో ఇక ద్విముఖ పోరేనా? ఎన్నికలు తరుము కొస్తున్నాయి. ఏపీ రాజకీయాలు మరింత రంజుగా మారుతున్నాయి. సింహం సింగిల్‌గానే వస్తుందని ఎప్పుడో క్లారిటీ ఇచ్చేసింది అధికార వైసీపీ. ఎటొచ్చీ తేల్చుకోవాల్సింది విపక్షాలే. గత కొన్ని రోజులుగా ఈ విషయంలో చర్చోపచర్చలు జరుగుతూనే ఉన్నాయి. రోజుకో టీజర్ వస్తూనే ఉంది. కానీ అదే సస్పెన్స్ కంటిన్యూ అవుతోంది. పొత్తులు ఖాయం అని తెలుస్తున్నా..ఆ ముగ్గురు పాత మిత్రులు మళ్లీ ఒక్కటవుతారా లేదా అన్నదే అసలు ప్రశ్న. పొత్తుల విషయంలో టీడీపీ-జనసేన స్పష్టతతోనే ఉన్నాయి. బీజేపీ నుంచి అందాల్సిన సిగ్నల్సే ఆలస్యం అవుతున్నాయి. అయితే కర్నాటక రిజల్ట్స్ తర్వాత కమలనాథులు కూడా పునరాలోచనలో పడ్డారా అన్న చర్చ మొదలైంది. ఏపీలోని పరిస్థితిపై ఢిల్లీ పెద్దలు ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారట. త్వరలోనే పవన్ కోరుకునే కాంబినేషన్‌కు గ్రీన్‌సిగ్నల్ వస్తుందన్న టాక్ నడుస్తోంది. అటు టీడీపీతో పొత్తు అంశాన్ని పవన్, బీజేపీ హైకమాండ్ దగ్గర కూడా ప్రస్తావించినట్లు జీవీఎల్ చెప్పడం మారబోయే ఈక్వేషన్స్‌కు సంకేతంగా చూడొచ్చంటున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదంటే.. టీడీపీని కూడా కలుపుకోవాల్సిందే అంటున్నారు పవన్. త్రిముఖ పోటీలో బలికావడానికి సిద్ధంగా లేమని ఇప్పటికే తేల్చాశారు. జనసేన, తెలుగుదేశం, బీజేపీ పొత్తు ఖాయమని కాన్ఫిడెంట్‌గా చెబుతున్నారయన. ఇప్పటికే బీజేపీ పెద్దలు, చంద్రబాబుతోనూ ఈ అంశంపై చర్చించారు. ఒక్కసారి కమలనాథులు సై అన్నారంటే ఆ తర్వాత అసలు మ్యాటర్ మొదలవుతుంది. ఎవరికి ఎన్ని సీట్లు అన్నది తేలాలంటే ఇంకాస్త టైమ్ పడుతుందంటున్నారు జనసేన నేతలు. పవన్ కల్యాణ్ ఇప్పటికైనా తన ముసుగుని తొలిగించి.. మా నాయుడుకు చంద్రబాబే అని ధైర్యంగా చెప్పాలని సవాల్ విసురుతోంది వైసీపీ. టీడీపీ, జనసేన, బీజేపీ ఇలా ఎంత మంది కలిసొచ్చినా తమకు ఇబ్బంది లేదంటోంది. 2019లో వచ్చిన సీట్లకంటే ఎక్కువే గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు మంత్రులు. ప్రస్తుత పరిస్థితులు, నేతల మాటలను బట్టి చూస్తే 2024లో జరిగేది ద్విముఖ పోరేనని స్పష్టం అవుతోంది. వైసీపీ ఒకవైపు, విపక్షాలు ఒకవైపు. మరి జనం ఎటువైపు నిలుస్తారన్నది తేలాల్సి ఉంది.

## విశాఖలో మాస్టర్ కి టీవీ ఛానల్

# జనరల్ బాడీ సమావేశం...

### హాజరైన ప్రముఖ ఆడిటర్ ఆకుల చంద్రశేఖర్

### స్నేహ గ్రూప్ చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు






విశాఖపట్టణం (ప్రజాపాలన ప్రతినిధి ):బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా ఏర్పాటైన మాస్టర్ కి టీవీ ఛానల్ జనరల్ బాడీ సమావేశం విశాఖపట్నం లలిత నగర్ లో అల్లూరి సీతారామరాజు విజ్ఞానభవన్ లో జరిగింది. ఈ సమావేశంలో ప్రఖ్యాత ఆడిటర్ ఆకుల చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా, స్నేహ గ్రూప్ చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు ప్రత్యేక అతిధిగా పాల్గొనగా, ఛానల్ బోర్డు ఆఫ్ డైరెక్టర్లను ఎన్నుకోవడమే ఎజెండాగా ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ కి టీవీ ఛానల్ ప్రస్తుతం కేబుల్ నెట్వర్క్ నుండి





త్వరలోనే శాటిలైట్ ఛానల్ గా తీసుకురావాలని పలువురు ఆకాంక్షించారు. షేర్స్ గురించి ఆకుల చంద్రశేఖర్ స్నేహ క్లబ్ మెంబర్స్ కి వివరించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ కటికల శివ భాగ్యారావు తో పాటు జి. కెన్ని బాబు, బి ప్రభాకర్, గురజాల శ్రీనివాస్ రావు, పి ఆర్ గాంధీ, ఎన్. సూర్య నారాయణ, మాస్టర్ కీ ఛానల్ సిబ్బంది పాల్గొన్నారు.

Ph: 7660027682

SNEHA MACS Ltd

"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

Regd.No. TS/DCO/HYD/MACS/2017/314Dt 30th May 2017

SNEHA GROUP OF ORGANISATIONS SNEHA CLUB 22 YEARS CELEBRATIONS

మీ డిపాజిట్ 7 సం.కే రెట్టింపు (DOUBLE)

మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ల కు చదువుకు, పెళ్లి కోసం కానుకగా

5 సం.ల ఫిక్స్ డ్ డిపాజిట్ పై 12% వడ్డీ

గత 20 సం.లు గా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం

H.No.6-2-19/3/12, 3rd Floor,DOULAT PLAZA, LAKDIKAPOOL, HYDERABAD,TELANGANA - 500 004

Email: snehamacsltd@gmail.com

# కోట్లలో మింగేశారు..

**సామర్లకోట మండలం వేట్లపాలెం పంచాయతీలో అవినీతి మేటలు**

**దొంగబిల్లులతో కుమ్మక్కై రూ.7.80 కోట్లకుపైగా మెక్కేసిన నేతలు, అధికారులు**

**నకిలీ రశీదులతో ఆస్తిపన్ను, కుళాయి పన్నులు వసూలు చేసి కోట్లలో స్వాహా**

**పారిశుధ్య సిబ్బంది జీతాలు, ఎల్ఈడీ లైట్ల కొనుగోలు, బెంచీలు, ట్యూబులు, రోడ్ల నిర్మాణంలో భారీగా నొక్కుడు**

**17 పనులకు నిధులు డ్రా చేసి ఎంబుక్‌ల్లో నమోదు చేయకుండా దిగమింగుడు**

**ప్రస్తుత, పాత సర్పంచ్‌లు, ఇద్దరు ఉద్యోగులు కలిపి రూ.25లక్షలు తినేసినట్లు విచారణలో తేల్చిన పంచాయతీశాఖ**

**అధికారుల నివేదికపై అనుమానంతో ఇటీవల లోతైన దర్యాప్తునకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు**

**తాజా విచారణలో రూ.7.80కోట్ల అవినీతి బట్టబయలు: అయినా ఇంకా నివేదిక అందించని అధికారులు**

**విచారణ నివేదిక బయటకు రాకుండా నిధులు మింగేసిన కొందరు నేతలు తీవ్ర ఒత్తిళ్లు**

**ఇది బయట పడితే ఉద్యోగాలు పోతాయనే భయంతో జిల్లా పంచాయతీ కీలక అధికారుల్లోను వణుకు**




కాకినాడ, : కంచే చేను మేసేసింది. పంచాయతీ నిధులకు రక్షణగా నిలవాల్సిన ప్రజాప్రతినిధులు, అధికారులే అడ్డంగా కలిసి మింగేశారు. దొరికిన కాడికి కోట్లలో నొక్కేశారు. తమ అక్రమాలు బయటకు రావనే ధీమాతో దొంగ బిల్లులతో రూ.7.80కోట్ల వరకు కాజేశారు. పంచాయతీలో ఆస్తిపన్ను లు, కుళాయి పన్నులను ఏకంగా దొంగ రశీదుతో వసూలు చేసి స్వాహా చేసేశా రు. పారిశుధ్య సిబ్బంది జీతాల చెల్లింపులు, ఎల్ఈడీ బల్బుల కొనుగోలు, సిమెంట్ బెంచీలు, ట్యూబ్‌ల కొనుగోలు ఇలా ప్రతిదాంట్లో ఖర్చులు ఎక్కువ చూపించి భారీగా మెక్కేశారు. పైపులైన్ల నిర్మాణం, సీసీ రోడ్లు, గ్రావెల్ రోడ్ల నిర్మాణం పేరుతో డబ్బులు డ్రా చేసి తీరా ఎంబుక్ రికార్డులో నమోదు చేయకుండా నిలువునా దోచేశారు. ఇదీ సామర్లకోట మండలం వేట్లపాలెం మేజర్ పంచాయతీలో అవినీతి భాగోతం తీరు. ఇక్కడ నిధుల దుర్వినియోగంపై కొంతకాలం కిందట కలెక్టర్ విచారణకు ఆదేశించగా రూ.25 లక్షలు తినేసినట్లు నిర్ధారణ అయింది. దర్యాప్తు సరిగ్గా చేయకుండా తక్కువ అక్రమాలు చూపారన్న అనుమానంతో కలెక్టర్ ఇటీవల మరోసారి లోతైన విచారణకు ఆదేశించారు. దీంతో అక్రమాల పుట్ట అంతా కదిలి రూ.7.80కోట్ల వరకు అవినీతి జరిగినట్లు తేలింది. ఇన్నికోట్ల అవినీతి భాగోతంపై ఉన్నది ఉన్నట్లు నివేదిక ఇస్తే తమ మెడకు చుట్టుకుంటుందని కొందరు పంచాయతీ శాఖ కీలక అధికారుల్లో వణుకు పుడుతోంది. అటు ఈ నివేదిక బయటకు వస్తే తిన్నదంతా కక్కిస్తారనే భయం అవినీతిలో ప్రమేయం ఉన్న కీలక నేతలకు కునుకులేకుండా చేస్తోంది. వెరసి తాజా నివేదిక బయట పెట్టకుండా పంచాయతీశాఖలో డ్రామాలు జరుగుతున్నాయి.

**అన్నింటా మేసేశారు..**

కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెం పంచాయతీలో అవినీతి మేటలు వేసింది. పంచాయతీ నిధులను అడ్డగోలుగా కీలక ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిపి దిగమింగేశారు. తమకున్న అధికారాలను అడ్డంపెట్టుకుని దొరికిన ప్రతిచోటా పంచాయతీ ఆదాయానికి తూట్లు పొడిచారు. దొంగ బిల్లులతో అందినకాడికి మెక్కేశారు. ఈ మేరకు పంచాయతీలో అవినీతి భాగోతంపై స్పందనలో వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా గతేడాది సెప్టెంబరులో ప్రత్యేక దర్యాప్తునకు ఆదేశించారు. దీంతో కాకినాడ డీఎల్‌పీవో నేతృత్వంలో నాలుగు నెలలపాటు ఫైళ్లన్నీ శోధించి రూ.25లక్షలు దిగమింగినట్లు తేల్చారు. 2021, జూన్‌- జూలై మధ్యలో రూ.2.13లక్షలు తినేసినట్లు తేల్చారు. పారిశుధ్య సిబ్బంది జీతాల పేరుతో డ్రా చేసిన మొత్తం కంటే తక్కువ చెల్లింపులు చేసినట్లు గుర్తించారు. ఎంఎంఆర్‌ల జీతాల పేరుతో లక్షల్లో డ్రా చేసినా జీతాలు తీసుకున్న వారి సంతకాలే లేవు. ఎల్ఈడీ లైట్లు కొన్నట్లు చూపినా డ్రా చేసిన దానికంటే బిల్లులు తక్కువగా ఉన్నట్లు తేల్చారు. ఇందులో ప్రస్తుత సర్పంచి వెంకటలక్ష్మి రూ.1.06లక్షలు, పంచాయతీ కార్యదర్శి రమణ రూ.1.06లక్షలు తినేసినట్లు నిర్ధారించారు. 2017, మే నుంచి నవంబరు మధ్య రూ.38.12లక్షలు పంచాయతీ ఖర్చు చూపించగా అందులో రూ.31లక్షలే ఖర్చుచేసి రూ.7.12లక్షలు కాజేసినట్లు ఆధారాలు గుర్తించారు. ఇవికాకుండా చేతిపంపు మరమ్మతులు, ట్రాక్టర్ టైర్లు, ట్యూబులు కొనుగోలు, అండర్‌గ్రౌండ్ డ్రెయిన్ సర్వే పనులకు అడ్వాన్స్‌లు, సిమెంట్ బెంచీల కొనుగోలు, తాత్కాలిక ఉద్యోగుల జీతాల చెల్లింపుల ముసుగులో ఈ రూ.7.12లక్షలు దిగమింగేసినట్లు నిర్ధారించారు. మంచినీటి పైపు లైన్ల విస్తరణ, గ్రావెల్‌రోడ్ల నిర్మాణం, పారిశుధ్య పనులు జేసీబీలతో చేయించడం, గోదావరి కాలువ నుంచి చెరువులు నింపడం, పంపుహౌస్ నిర్మాణం, ఇతర సీసీ, గ్రావెల్ రోడ్ల నిర్మాణాల పేరుతో మొత్తం 17 పనులకు రూ.13.25లక్షలు డ్రా చేశారు. కానీ నగదు పుస్తకంలో చూపిన పనుల నిమిత్తం డ్రా చేసిన డబ్బులను ఎంబుక్ రికార్డులో అసలు నమోదు చేయలేదు. 2012 నుంచి 2018 ఆగస్టు వరకు 14వ ఆర్థిక సంఘం నిధుల్లో మరో రూ.13.25లక్షలు దుర్వినియోగం అయినట్లు తేల్చారు. వెరసి రూ.20.47 లక్షల నిధులను మాజీ సర్పంచ్ వల్లూరి శేషవేణి, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరరావు దారి మళ్లించినట్లు గుర్తించారు. ఈ మేరకు దిగమింగిన డబ్బులు చెల్లించాలంటూ పాత, కొత్త సర్పంచ్‌లకు కలెక్టర్ ఈ ఏడాది ఫిబ్రవరిలో నోటీసులు జారీచేశారు. ఆర్ఆర్ యాక్ట్ కింద డబ్బులు కట్టి తీరాలని, లేదంటే ఆస్తులు వేలం వేస్తామని షోకాజ్ నోటీసుల్లో పేర్కొన్నారు. నిధులు దిగమింగినందుకు పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ సూర్యకళను కలెక్టర్ సస్పెండ్ చేశారు.

**అంత మెక్కేస్తే ఇంతేనా...**

మొత్తం రూ.25లక్షల వరకు జరిగిన అవినీతి భాగోతం ఫైలును పంచాయతీ అధికారులనుంచి అందుకున్న కలెక్టర్ లోతుగా అధ్యయనం చేసి అనేక అనుమానాలు వ్యక్తం చేశారు. అవినీతి ఇంకా ఎక్కువ ఉన్నట్లు ఆధారాలు కనిపిస్తున్నందున మరింత లోతైన దర్యాప్తు చేపట్టాలని ఈ ఏడాది ఫిబ్రవరిలో డీఎల్‌డీవోను ఆదేశించారు. దీంతో వేట్లపాలెం పంచాయతీనుంచి వందల ఫైళ్లను తీసుకువెళ్లి కాకినాడ జిల్లా కేంద్రంలో మూడు నెలలుగా క్షుణ్ణంగా శోధించారు. ప్రతి చెల్లింపునూ తనిఖీ చేశారు. చెక్కుల జారీ, డ్రా, నగదు డ్రాలావాదేవీలు, ఇతర కొనుగోళ్లను పూర్తిగా పరిశీలించారు. తద్వారా రూ.7.80కోట్ల వరకు అవినీతి జరిగినట్లు గుర్తించారు.

## చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ రఘురామ..



న్యూఢిల్లీ: విశాలచాల పీడ పోవాలని హనుమంతుడిని కోరుతున్నానని నరసాపురం ఎంపీ రఘురామ కృష్ణంరాజు అన్నారు. ఆదివారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ తాను కష్ట సమయంలో ఉన్నప్పుడు అండదండగా నిలిచిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. తన పుట్టినరోజు.. అలాగే ఏపీ ప్రభుత్వం తనను నిర్బంధించి కొట్టిన రోజు 14 మే 2021న జరిగిందన్నారు. నోటీసులు లేకుండా అక్రమంగా అరెస్ట్ చేసి చిత్ర హింసలు పెట్టారన్నారు. తాను అవినాష్ రెడ్డి , జగన్మోహన్ రెడ్డిలా హత్య కేసులో లేనని చెప్పారు. వెంకటేశ్వర స్వామి భూములను అమ్మ వద్దని చెప్పడమే తప్పు అయ్యిందని, ఇసుక రేట్లు రెండు ఇంతలు పెరగడం మన ప్రభుత్వానికి నష్టం అని చెప్పడం కూడా తప్పు అయ్యిందని రఘురామ అన్నారు.ఎక్కడాలేని మందు బ్రాండ్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దొరుకుతాయని, అవి త్రాగడం వల్ల చాలా మంది ప్రాణాలు పోగుట్టుకుంటున్నారని రఘురామ ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం తాగి చనిపోయిన వాళ్ళకే వితంతు పింఛన్ ఇవ్వడం వైసీపీ ప్రభుత్వానికే సాధ్యమని ఎద్దేవా చేశారు. పేదవాడి దగ్గర నుంచి ప్రతి రోజు కనీసం 150 రూపాయలు దోచుకుంటున్నారని విమర్శించారు. కర్ణాటకలో 40శాతం కమిషన్ అనేది నిజమో కాదో తెలియదు.. కానీ ఆంధ్రప్రదేశ్‌లో 50 శాతం కమిషన్ అని ప్రజలందరికీ తెలుసునని అన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో చాలా మందిని ప్రత్యక్షంగా, పరోక్షంగా కొట్టారన్నారు. తనకు తగిలిన దెబ్బలపై మేజిస్ట్రేట్ నోటు చేశారని.. కానీ తనకు వైద్యం చేసిన డాక్టర్లు రిపోర్టులో పొందుపర్చలేదన్నారు. ఎటువంటి నేరారోపిత లేని కుటుంబంలో తాను పుట్టానని రఘురామ వ్యాఖ్యానించారు.

## అత్తను హతమార్చిన కోడలు అరెస్ట్

ఆత్రేయపురం, మే 13: అత్తను హత్యచేసిన కోడలును అరెస్ట్ చేసినట్లు సీఐరజినికుమార్ తెలిపారు. ఈహత్యకు సంబంధించిన వివరాలను శనివారం ఆయన వెల్లడించారు. ఆత్రేయపురం చిన్నపేటకు చెందిన నక్క మహాలక్ష్మి ఈనెల 9న తన ఇంట్లో హత్యకు గురైంది. కోడలు నక్క బుజ్జమ్మ ఈహత్యకు పాల్పడినట్లు తమ దర్యాప్తులో వెల్లడైందన్నారు. కుటుంబ కలహాల నేపథ్యంలో అత్తా కోడళ్లమధ్య తరచూ గొడవులు జరగడంతో ఈహత్య జరిగినట్టు సీఐ వెల్లడించారు. బుజ్జమ్మను శనివారం అరెస్ట్‌చేసి కొత్తపేట కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు సీఐ తెలిపారు.

**హత్య కేసును నీరుగార్చారు.. కుమార్తెతో పాటు స్థానికుల ఆరోపణ**

మహాలక్ష్మి హత్యకేసును పోలీసులు నీరుగార్చారని ఆమె కుమార్తె విప్పర్తిశాంతి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. తన తల్లిని కిరాతకంగా హింసించి చంపారని, కోడలు బుజ్జమ్మతో పాటు మరో ఐదుగురు వ్యక్తుల ప్రమేయం ఉందని ఆరోపించారు. హత్యకేసును నీరుగార్చకుండా మిగిలిన వారిని అరెస్ట్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## సేవాభావాన్ని చాటుకున్న చంద్ర, ప్రమీల నల్లపాటి ఫౌండేషన్





పల్నాడు జిల్లా. నరసరావుపేట మే 14 (ప్రజాపాలన ప్రతినిధి): అంతర్జాతీయ మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వర్గీయ నల్లపాటి ప్రమీలాదేవి సంస్మరణార్థం ఆదివారం నరసరావుపేట పట్టణంలోని 3 అనాథ శరణాలయాల్లో "చంద్ర ప్రమీలా నల్లపాటి ఫౌండేషన్" అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించింది. పిల్లల ఆదరణకు దూరమైన తల్లిదండ్రులను కలిసి వారి యోగక్షేమాలు తెలుసుకోవడంతో పాటు వారికి రుచికరమైన భోజన ఏర్పాట్లు చేసినట్లు చంద్ర ప్రమీలా నల్లపాటి ఫౌండేషన్ సిబ్బంది పేర్కొన్నారు. స్వర్గీయ నల్లపాటి ప్రమీలాదేవి గారి పేరుపై తమ అధినేత నల్లపాటి రామచంద్రప్రసాద్ (రాము) గారు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని.. దానిలో భాగంగా మాతృదినోత్సవాన్ని పురస్కరించుకుని నల్లపాటి రాము గారి ఆదేశాల మేరకు స్థానిక లలితాదేవి కాలనీ, ప్రకాష్ నగర్, ఆర్టీసీ కాంప్లెక్స్ ల వద్ద గల 3 అనాథ శరణాలయాలను గుర్తించి అన్నదానం కార్యక్రమం చేపట్టినట్లు సిబ్బంది తెలిపారు. త్వరలో ఫౌండేషన్ ద్వారా మరింత విస్తృతంగా సేవాకార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ నాన్న ప్రేమాలయం ఆర్గనైజర్ కె.ధనుంజయ్, జాయ్ హోమ్స్ ఆర్గనైజర్ ధనుంజయ్, తోడునీడ ఆర్గనైజర్ అనురాధ రెడ్డి, 100 మందికి పైగా సీనియర్ సీటిజన్లు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా... "నేనున్నా"

**నమ్మిన కార్యకర్తలకు భరోసా ఇచ్చే నాయకుడు.**

**ప్రజా సేవలో ఒక అడుగు... ప్రజా సంక్షేమానికి రెండో అడుగు**

**పార్టీలకు కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు**

**శత్రువుని సైతం ప్రేమించే మనసున్న మహారాజు ఎమ్మెల్యే డాక్టర్. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**



పల్నాడు జిల్లా .నరసరావుపేట. ప్రజాపాలన ప్రతినిధి: శత్రువుని సైతం ప్రేమించే మనసున్న మహారాజు ఎమ్మెల్యే డాక్టర్. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి. నిత్యం ప్రజల పక్షాన ఉంటూ ప్రజల సమస్యను తమ సమస్యగా తీసుకొని తక్షణమే పరిష్కరించే ఏకైక నాయకుడు డాక్టర్ గోపిరెడ్డి. పల్నాడు ముఖచిత్రమైన నరసరావుపేట ఎంతోమంది రాజకీయ ఉద్దండులు రాజకీయాలు చేసిన గడ్డ ఒకవైపు తెలుగుదేశం పార్టీ నాయకుడు డాక్టర్ కోడెల శివప్రసాదరావు, మరోవైపు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసు వెంకట కృష్ణారెడ్డి రెండు వర్గాల మధ్య, ఇద్దరి నాయకుల మధ్య స్టార్ లా వెలిగి రాజకీయాల్లో తనదైన స్టైల్ లో రాజకీయాల్లోకి అడుగుపెట్టి మొదటిసారి అత్యధిక మెజార్టీతో నరసరావుపేట అసెంబ్లీ టికెట్లు గెలుచుకున్న ఏకైక నాయకుడు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి. వారసత్వ రాజకీయాలు, కుటుంబ రాజకీయాలు లేకుండానే మంచి మనసుతో నియోజకవర్గ ప్రజల మనసును దోచుకుని, నేను ఉన్నాను అంటూ భరోసా ఇస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటూ కుల మతాలకు దేవాలయాలకు, ముస్లిం మసీదులకు, చర్చిలకు సొంత నిధులు కేటాయించి వాటి అభివృద్ధికి ఎంతో కృషి చేసిన నాయకుడు డాక్టర్ గోపిరెడ్డి. పేద ప్రజల కు అండగా ఉంటూ ప్రతి సమస్యను చూసి తక్షణమే పరిష్కరిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్న నాయకుడు నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి. ప్రతిపక్ష నాయకులు చేస్తున్న విమర్శలకు, ప్రతిపక్ష నాయకుల చేస్తున్న హడావిడి కి నరసరావుపేట నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని సమాధానమంటూ చిరునవ్వుతో సమాధానం చెప్పే నాయకుడు ఎమ్మెల్యే గోపిరెడ్డి. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అడుగులు ముందుకేస్తూ రెండవసారి నరసరావుపేట అసెంబ్లీ టికెట్ తెచ్చుకొని జిల్లాలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందిన నాయకుడు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి. ఇప్పటికీ ఎప్పటికీ నరసరావుపేట అసెంబ్లీ డాక్టర్ గోపిరెడ్డి అడ్డా అంటూ , 2024 ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో విజయం సాధించే దిశగా ముందుకు అడుగులు వేస్తున్నాడు. రాష్ట్రంలోనే జగన్ ప్రభుత్వం చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని గ్రామాల్లోనూ పట్టణంలోని ప్రతి వార్డులోనూ ఇంటింటికి తిరుగుతూ నవరత్నాల సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ వారి సమస్యలు వింటూ తక్షణమే పరిష్కరిస్తూ ప్రజల మధ్యలో మమేకమై పోతున్న నాయకుడు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి.

ప్రతిపక్షాలు చేస్తున్న తీవ్రమైన విమర్శలకు ఘాటైన సమాధానం చెబుతూ ప్రజల్లో ఉన్న నాయకునికి విమర్శలు తప్పదంటూ ప్రతి విమర్శను లైట్ గా తీసుకొని క్షణం క్షణం ప్రజల సంక్షేమం కొరకు పాటుపడుతున్న నాయకుడు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేత " శీనన్న " అని పిలిపించుకొని నరసరావుపేట నియోజకవర్గానికి కోట్ల రూపాయల నిధులు తెప్పించి అభివృద్ధి చేపడుతూ ప్రజా నాయకుడు అని గౌరవం పొందుతున్నాడు. రాష్ట్రంలో రానున్న ఎన్నికలలో అత్యధిక మెజార్టీ తో నరసరావుపేట అసెంబ్లీ టికెట్ ను గెలుపొంది జగనన్నకు కానుక ఇద్దామంటూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతి నాయకుడు కార్యకర్తలు కష్టపడుతున్నారు. జగన్మోహన్ రెడ్డి ఇస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజల అభివృద్ధికి ఈ సంక్షేమ పథకాలను ఇచ్చి అభివృద్ధి పొందేలా ప్రతి ఇంటికి ప్రతి గడపకు వెళ్లి అందిస్తున్న ఘనత నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కే దక్కుతుంది. రానున్న 20 24 ఎన్నికలలో హ్యాట్రిక్ కొట్టబోతున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి ముందుగా ప్రజలందరూ అడ్వాన్స్ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. రానున్న ఎన్నికలలో 50 వేల మెజార్టీతో జిల్లాల్లోని అత్యధిక మెజార్టీ తీసుకువచ్చి ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిని గెలిపించుకోవాలని నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం దేవాలయాల్లోనూ, మసీదుల్లోనూ, చర్చిల్లోను పూజలు, ప్రార్థనలు చేస్తూ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి అండగా ఉంటున్నారు.

## అభయాంజనేయ స్వామి ప్రత్యేక పూజలో అంబటి కుటుంబం



పొన్నూరు మీ 14(ప్రజా పాలన ప్రతినిధి) :హనుమజ్జయంతిసందర్భంగా పొన్నూరు మండలం కొండముమూది గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి వారి విగ్రహానికి ఆదివారం వైయస్సార్ పార్టీ నాయకుడుశ్రీ వెంకటేశ్వర భవన్ అధినేత అంబటి వెంకటేశ్వరరావు కుటుంబ సమేతంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని ప్రత్యేక అలంకరణ గావించి గ్రామస్తుల తో పాటు కుటుంబ సభ్యులు పాల్గొని నివేదన నీరాజనం ప్రత్యేక పూజల అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభయాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.

## పొన్నూరులో మజ్జిగ పంపిణీ చేసిన ఎమ్మెల్యే కిలారి



పొన్నూరు మీ14( ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో ఆదివారం ఎమ్మెల్యే కిలారి రోశయ్య మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి ఎండ వేడిమిని తట్టుకోలేక పోతున్న చిరు వ్యాపారులు, పాదాచారులు, ప్రజలకు ప్రతిరోజు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పొన్నూరు వైఎస్ఆర్ సీపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లాలో దళితుల సత్తా చాటుతాం



బాపట్ల జిల్లా ప్రజా పాలన మే 14గొల్ల అరుణ్ కుమార్ .అంబేద్కర్ అందరి వడు. కొందరి వాడు కాదు,అన్ని వర్గాల ప్రజలకు న్యాయం కల్పించిన ఘనత అంబేద్కర్ ది.దళితులకు ఆత్మగౌరవం కల్పించింది అంబేద్కర్. బాపట్ల పార్లమెంట్ పరిధిలో దళితులకు అధిక సంఖ్యలో ఉన్నారు.మూడు శాతం కూడా లేని కోన రఘుపతి దళితులకు అన్యయం చేస్తున్నారు. వాడి అబ్బా సొత్తు కాదు.రానున్న రోజులలో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

# టిడ్కో గృహాల లబ్ధిదారులను వైసీపీ ప్రభుత్వం మోసం చేస్తుంది



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మే 14. (ప్రజాపాలన ప్రతినిధి): నరసరావుపేట టీడీపీ కార్యాలయంలో టిడ్కో గృహాలలో జరిగిన అవినీతి,అక్రమాల పై తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ.......టీడీపీ ప్రభుత్వ హయాంలో డాక్టర్ కోడెల శివప్రసాదరావు సారధ్యంలో కేసానుపల్లి పంచాయతీ పరిధిలో 1504 టిడ్కో ఇల్లులు కట్టించామన్నారు.వైసీపీ నాయకులు వాటిని అర్హులకు కాకుండా వైసీపీ నాయకులకు,కార్యకర్తలకు ఇవ్వాలని కుట్ర పన్నారని టీడీపీ నాయకులు ఆరోపించారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి టిడ్కో గృహాల మంజూరుకు నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో హైకోర్టును ఆశ్రయించమని టీడీపీ నాయకులు తెలిపారు.అన్ని అర్హతలు ఉండి 50 వేల రూపాయలు డిడి కట్టిన వారికి టిడ్కో ఇల్లు మంజూరు చేయాలని రిట్ పిటిషన్ దాఖలు చేయించామన్నారు.టిడ్కో గృహాల పై హైకోర్టు స్టే ఇచ్చిందన్న విషయాన్ని గుర్తు చేశారు.హైకోర్టు ఇచ్చిన స్టే లో 50,000 కట్టిన అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇవ్వాలని స్టే లో పేర్కొందన్నారు.50 వేలలో సగం 25000 లబ్ధిదారులకు తిరిగి ఇచ్చేయాలని జగన్ ప్రభుత్వం జీవో తీసుకువచ్చిందని 25000 వెంటనే తిరిగి లబ్ధిదారులకు ఇచ్చేయాలని కోర్టు తన తీర్పులో తెలిపిందన్నారు.అన్ని అర్హతలు ఉన్న ఇల్లు మంజూరు చేయకపోతే అర్హులు కట్టిన డిడి రిసిప్టును తెలుగుదేశం పార్టీ ఆఫీసుకు తీసుకురావాలని డా.చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో కోర్టును ఆశ్రయించి అర్హులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.వైసీపీ నాయకులు లబ్ధిదారుల అర్హత పై కొర్రీలు పెట్టి వయస్సు పెరిగిపోయిందని బ్యాంకులు లోన్లు ఇవ్వవని లబ్ధిదారులను అనర్హులను చేస్తున్నారని మండిపడ్డారు.ఐదు సంవత్సరాల క్రితం ఇవ్వవలసిన ఇళ్లను ఇవ్వకుండా ఇప్పుడు వయసు ఎక్కువ అనే సాకు చూపడం దుర్మార్గమన్నారు.వారి కుటుంబ సభ్యుల్లో ఎవరో ఒకరి పేరు మీద లోన్ ఇప్పించాలన్నారు.పాత అర్హులకు కాకుండా కొత్త వైసీపీ నాయకులకు టిడ్కో గృహాలను మంజూరు చేస్తే అధికారుల పై కోర్టు ధిక్కరణ కేసు వేస్తామని టీడీపీ నాయకులు హెచ్చరించారు.టీడీపీ లీగల్ సెల్ గుండాల సురేష్ బాబు మాట్లాడుతూ.....తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 1504 మంది పట్టణ నిరుపేదలను గుర్తించి టిడ్కో ఇళ్లను మంజూరు చేయించామన్నారు.వైసీపీ ప్రభుత్వం వచ్చాక జీవో నెంబర్ 21ని తీసుకొచ్చి వైసీపీ కార్యకర్తలకు,వైసిపి గుండాలకు టిడ్కోఇల్లు ఇవ్వడానికి కుట్ర పన్నుతూ...నిజమైన పేదల కడుపు కొడుతున్నారని సురేష్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు.టిడ్కో గృహాలు లబ్ధిదారుల విషయంలో జరిగిన అవకతవకల పై డా.చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో రావుల కమల కుమారి ఇతర మహిళలతో కలిసి రిట్ పిటిషన్ దాఖలు చేయించామన్నారు.ఈ పిటిషన్ను హైకోర్టు 12-05-2023న హైకోర్టు స్వీకరించిందన్నారు. పిటిషన్ పై విచారణ జరిపి గత ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతి ఒక్కరికి టిడ్కోఇల్లు ఇవ్వాలని తీర్పు ఇచ్చిందన్నారు.లబ్ధిదారులు కట్టిన 50 వేల రూపాయల్లో 25 వేల రూపాయలను లబ్ధిదారుల ఖాతాలో జమ చేయాలని హైకోర్టు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసిందన్నారు.లబ్ధిదారుల ఖాతాల్లో 25 వేల రూపాయలు జమ చేయాలని గుంటూరు జిల్లా కలెక్టర్,పల్నాడు జిల్లా కలెక్టర్,టౌన్షిప్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లకు ఆదేశాలు జారీ చేసింది డబ్బులను రీపేమెంట్ చేయని పక్షంలో తెలుగుదేశం పార్టీ లబ్ధిదారుల పక్షాన హైకోర్టును ఆశ్రయించి న్యాయం జరిగేలా పోరాటం చేస్తామని సురేష్ బాబు లబ్ధిదారులకు తెలిపారు.

## మాతృ దినోత్సవం క్యాండిల్ యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం గుర్రంపాలెం గ్రామంలో మాతృ దినోత్సవ సందర్భంగా క్యాండిల్ యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ చైర్మన్ అధ్యక్షతన జరిగిన మాతృ దినోత్సవం గుర్రంపాలెం గ్రామంలో పాస్టర్ సజ్జ జాన్ ప్రసన్న కుమార్ చేతుల మీదుగా వృద్ధురాలైన సంతోషమ్మ నీ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఎవరు అందించలేని ప్రేమను తల్లి అందిస్తుందని తల్లి తల్లిగా అక్కగా చెల్లిగా , భార్యగా మరియు అమ్మమ్మగా ఇలాగ అనేక రకాల పాత్రను పోషిస్తూ జీవన విధానంలో పిల్లలను పెంచడానికి అనేక సందర్భాలలో కష్టపడుతూ తాను తిన్న తినకపోయినా పిల్లలు భర్త కొరకై తన ప్రాణాలను అర్పించిన మాతృ దేవత తల్లి అని అలాంటి తల్లిని మనం ఎంతో గౌరవించాలని ఇటువంటి అవకాశం కల్పించిన క్యాండిల్ యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ చైర్మన్ గారికి మరొకసారి అభినందనలు తెలియజేస్తూ ప్రతి తల్లికి మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు రాజేష్, ప్రసాద్, నూకరాజు కరుణ కుమార్, ఆదిత్య, షాలేం తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం.. ఆరుగురు మృతి

కాకినాడ: జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. తాళ్లరేవు మండలం కొరింగిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. జాతీయ రహదారి 216పై ఆటోను ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు మృతి చెందారు. పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతులు నీలపల్లి, యానాంకు చెందినవారుగా గుర్తించారు. సుబ్బారాయుడు పాలెంలోని రొయ్యల ప్యాక్టరీలో పని ముగించుకుని 15 మంది మహిళలు ఆటోలో ఇంటికి బయలుదేరారు. జాతీయ రహదారిపై ఆటో ఎక్కుతున్న సమయంలో అమలాపురం నుంచి కాకినాడ వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఆటోను ఢీ కొట్టింది. వేగంగా వస్తున్న బస్సు ఆటోను అర కిలోమీటరు వరకు ఈడ్చుకెళ్లింది. ఆటోలో ప్రయాణిస్తున్న 15 మంది మహిళల్లో ఆరుగురు అక్కడిక్కడే మృతి చెందారు. మృతుల శరీరాలు చల్లాచెదురుగా పడిపోయాయి. మృతులను గుర్తించలేని విధంగా శరీరభాగాలు నుజ్జునుజ్జయ్యాయి. గాయపడ్డవారిని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## హనుమాన్ జయంతి వేడుకలు



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం, ఏలేశ్వరం మండలం యర్రవరంలో భారీ ప్రసన్న ఆంజనేయస్వామి విగ్రహం వద్ద హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. యర్రవరం సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ జయంతి సందర్భంగా ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి భక్తులు భారీ ఎత్తున తరలివచ్చి స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, ఏలేశ్వరం, కిర్లంపూడి ఎంపీపీలు గొల్లపల్లి బుజ్జి,తోట రవి, అన్నవరం దేవస్థానం పాలక మండల సభ్యుడు దళే చిట్టిబాబు, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి వరుపుల తమ్మయ్యబాబు, తదితరులు ఆంజనేయస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ ధర్మకర్త గుల్ల0పూడి గంగాధర్ అతిధులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో బొడ్డు కృష్ణ, తోట హరి,కేలంగి సత్తిబాబు,బుద్ధ గణేష్ తదితరులు పాల్గొన్నారు

# బీసీలు మద్దతు ఇస్తేనే ప్రభుత్వాల ఏర్పాటు

### నాటి మురార్జీ దేశాయ్ నుంచి నేటి కర్ణాటక ఎన్నికల వరకూ బీసీలే కీలకమయ్యారు

### ఆంధ్రప్రదేశ్ బొందిలి సంఘం రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బొందిలి శ్రీనివాస్ సింగ్



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మే 14 (ప్రజాపాలన ప్రతినిధి): దేశంలో గాని రాష్ట్రంలో గాని బీసీలు మద్దతిస్తేనే అక్కడ ప్రభుత్వాలు ఏర్పాటు సాధ్యమైందని 1977లో మొరార్జీ దేశాయ్ దగ్గర నుంచి నిన్న జరిగిన కర్ణాటక ఎన్నికల ఫలితాల వరకూ ఈ విషయమే స్పష్టంగా ఎన్నికల్లో కనిపించిందని ఆంధ్రప్రదేశ్ బొందిలి సంఘం రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బొందిలి శ్రీనివాస్ సింగ్ అన్నారు. కర్ణాటక ఫలితాలు వెల్లడైన తర్వాత కాంగ్రెస్ పార్టీ 135 స్థానాల్లో విజయం సాధించి అతిపెద్ద పార్టీకి ఆవతరించింది కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ గెలుపు వెనుక బీసీలు కీలకమయ్యారని పునరుద్ఘాటించారు. ప్రజా సంఘాలు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నటువంటి విషయాన్ని ఈ ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధానంగా ప్రస్తావించడం.. బీసీలకు అనుకూలంగా ఆయన ప్రసంగాలు ఉండడం.. ఎన్నికల హామీలు కూడా బీసీలకు అనుకూలంగానే ఉండడంతోనే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అతిపెద్ద పార్టీగా అవతరించిందని ఆయన తెలిపారు. 2011 నుంచి ఇప్పటివరకు కుల గణనకు సంబంధించిన వివరాలు ఏవీ కూడా పబ్లిక్ డొమైన్ లో పెట్టకపోవడాన్ని రాహుల్ గాంధీ గారు ప్రధానంగా ప్రస్తావించడం ఆ పార్టీకి కలిసొచ్చిందని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం కుల గణన వివరాలు బయటపెట్టి ఉంటే బీసీలకు మెరుగైన రిజర్వేషన్లు అమలయ్యేవన్న విషయాన్ని ఎప్పటినుంచో ప్రజాసంఘాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నా, దీనిపై ఉద్యమం చేస్తున్నా, కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమైన చర్యని తెలిపారు. ఇదే విషయాన్ని రాహుల్ గాంధీ గారు కర్ణాటక ఎన్నికల్లో ప్రధానంగా ప్రస్తావించారని ఆ పార్టీ గెలుపునకు ఉపయోగపడిందని చెప్పారు. అందులో భాగంగా 50% రిజర్వేషన్లపై ఉన్న పరిమితిని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎత్తివేస్తామన్నటువంటి ప్రకటన అత్యంత సానుకూలంగా వారికి ఉపయోగపడిందని చెప్పారు. బిసి సంఘాల ప్రతినిధులుగా తామంతా రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదికన నైష్పత్తిక పద్ధతిలో అమలు చేయాలని తమ డిమాండ్ చేస్తున్నామని అదే విషయాన్ని రాహుల్ గాంధీ గారు ఇక్కడ ప్రధానంగా ప్రస్తావించడం కూడా కలిసొచ్చిందని తెలిపారు. ఇది మాత్రమే కాకుండా 1977లో కేంద్రంలో మొరార్జీ దేశాయ్ ప్రభుత్వం స్థాపించిన దగ్గర నుంచి దేశంలో ఇదే జరుగుతుందని చెప్పారు. గతంలో బీహార్ లో జరిగిన ఎన్నికల్లో మోహన్ భగత్ వ్యాఖ్యానిస్తూ... రిజర్వేషన్లు ఇంకెన్నాళ్లు అన్న వ్యాఖ్యలు ఆ పార్టీ ఓటమికి కారణమయ్యాయని తెలిపారు. ఈ విధంగా చూసుకుంటే ప్రతి ఎన్నికల్లోనూ బీసీలకు అనుకూలంగా ప్రకటన చేసినప్పుడు గాని , బీసీలకు అనుకూలమైనటువంటి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినప్పుడు మాత్రమే అక్కడ ప్రభుత్వాలను ఆయా పార్టీలు ఏర్పాటు చేయగలిగాయని తెలిపారు. దీనిని బట్టి స్పష్టమైన సంకేతాలు దేశవ్యాప్తంగా ఒకటే వచ్చేయని బీసీలకు అన్యాయం చేస్తే ఏ పార్టీలైనా సరే ఓటమిని చవి చూడాల్సి వస్తుందని తెలిపారు. ఈ ఎన్నికల ఫలితాలను దృష్టిలో పెట్టుకొని కుల గణన వెంటనే పూర్తి చేయాలని, జనాభా ప్రాతిపదికన నైష్పత్తిక పద్ధతిలో రిజర్వేషన్లు అమలు చేయాలని ఈ సందర్భంగా బొందిలి శ్రీనివాస్ సింగ్ డిమాండ్ చేశారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

**సోమవారం 15, మే 2023**

# అక్కడ రంగు, ఇక్కడ మతం

ఒక విషాద వార్తతో భారత ప్రజాస్వామ్య వక్రగతిని తరచి చూద్దాం. భారతీయ పౌరురాలు తాటికొండ ఐశ్వర్య అనే 27 ఏళ్ల యువతి ఈ నెల 6న అమెరికాలోని టెక్సస్ రాష్ట్రంలో, అలెన్ పట్టణంలో చనిపోయారు. వారాంతపు కాలక్షేపం కోసం ఒక స్నేహితురాలుతో కలిసి ఇమె ఒక షాపింగ్ మాల్‌కు వెళ్లారు. మారిసియో గర్సియా అనే మాజీ సెక్యూరిటీ గార్డ్ జరిపిన కాల్పుల్లో ఆమె మరణించారు. ఐశ్వర్యతో పాటు మరో ఏడుగురు కూడా ఆ కాల్పుల్లో చనిపోయారు. ఆ ఎనిమిది మంది హతులతోను హంతకుడికి పూర్వపరిచయాలేమీ లేవు. మరి అతడిని ఆ దారుణ చర్యకు పురిగొల్పిన కారణమేమిటో తెలియదు.గర్సియా సామాజిక మాధ్యమ పేజీలను పరిశీలించగా అతడు శ్వేత జాత్యహంకారి అని అర్థమయింది. తెల్ల తోలు ప్రజలు, నల్ల, గోధుమ, పసుపు లేదా మిశ్రమ రంగులో ఉన్న చర్మం గల ప్రజల కంటే ఉత్కృష్టులనేది అతడి సునిశ్చిత విశ్వాసం. ఈ వర్ణ వివక్ష అతడిని తెల్ల చర్మం లేని ఇతర జాతుల ప్రజలందరినీ విపరీతంగా ద్వేషించేందుకు పురిగొల్పింది. అతని హింసాత్మక ప్రవృత్తి వెనక జాతి విద్వేషం ఉన్నదనేది స్పష్టం.తెల్ల చర్మం ఉన్న వారు ఇతర రంగుల చర్మం ఉన్నవారి కంటే ప్రతీ రంగంలోనూ ఆధిక్యులని నిరూపించే శాస్త్రీయ, పరిణామ పూర్వక, జైవిక, శరీర నిర్మాణ సంబంధిత, సామాజిక, సాంస్కృతిక కారణాలు ఏవీ లేవు. ప్రపంచ అత్యుత్తమ క్రీడాకారులు నల్ల జాతీయులే. ప్రపంచ అతిపెద్ద బ్యాంకు చైనా వారిది. ప్రపంచ అతి పెద్ద చమురు కంపెనీ అరబ్‌లది. సరే, ప్రపంచంలో పత్తి, పాలను అత్యధికంగా ఉత్పత్తిచేసేవారు, అత్యధిక సినిమాలను నిర్మించేవారు ఇంకెవరు, భారతీయులే.శ్వేతజాతి సర్వోత్కృష్టత అనేది కొత్త పరిణామమేమీ కాదు. నాజీ జర్మన్ల ఆర్య జాతి దురహంకారం గురించి మరి చెప్పనవసరం లేదు. యూదులు, శ్లావ్ జాతీయులు, నీగ్రోలు అథమ స్థాయివారు అనేది వారి విశ్వాసం. ఇటాలియన్ ఫాసిస్టులు తీవ్ర జాతీయవాదులు. జాతీయవాదమే వారి మంత్రం. అయితే వారూ జాతి ఆధిక్యతా భావాలను అంగీకరించి నాజీ జర్మన్ల వలే యూదు వ్యతిరేకులుగా పరిణమించారు. అమానుష దుర్మార్గాలకు పాల్పడ్డారు. రెండవ ప్రపంచ యుద్ధంలో అనేక జాతుల వారితో కూడిన సైనిక దళాలు జర్మన్ నాజీలను, ఇటాలియన్ ఫాసిస్టులను సంపూర్ణంగా ఓడించాయి. శ్వేతజాతి సర్వోత్కృష్టత అనేది మాత్రమే ఏకైక జాతి లేదా వర్గ దురహంకార వాదం కాదు. ఇటువంటి వినాశనకర దురహంకార వాదాలు చాలా ఉన్నాయి. పైగా అవి భారత్‌లోనే ఉన్నాయి. మతపరమైన ఆధిక్యం, కుల అభిజాత్యం, భాషా సర్వోత్కృష్టత మొదలైనవి అన్నీ ఈ దురహంకార ధోరణుల కోవలోకే వస్తాయి. మరింత స్పష్టంగా చెప్పాలంటే ప్రతీ సంకుచిత దురహంకార వాదం వర్తమాన భారతీయ సమాజాన్ని అమితంగా ప్రభావితం చేస్తోంది. కులాల, ఉప కులాల హెచ్చు తగ్గులు భారతీయ సమాజాన్ని సహస్రాబ్దాలుగా పీడిస్తున్నాయి. మానవతను కళంకపరుస్తున్నాయి. దుర్మార్గమైన కుల వ్యవస్థను నిర్మూలించేందుకు బసవేశ్వరుడు, జ్యోతి బా ఫూలే, నారాయణ గురు, 'పెరియార్' రామస్వామి, బాబాసాహెబ్ అంబేడ్కర్ ఎనలేని కృషి చేశారు. అయినా ఫలితం లేక పోయింది. కులం ఇప్పటికీ భారత్‌ను సహస్ర విధాలుగా కష్ట నష్టాలకు గురిచేస్తోంది. జాతి పురోభివృద్ధిని కుంటుపరుస్తోంది.మతపరమైన దురహంకార ధోరణులు వర్తమాన భారతదేశంలో కొత్త ఊపిరులు పీల్చుకున్నాయి. సనాతన ధర్మాన్ని విశ్వసించే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, భారతీయ జనతా పార్టీ, ఇంకా అనేక హిందూత్వ సంస్థలు ఆ ధోరణులను ప్రోత్సహిస్తున్నాయి, పెంపొందిస్తున్నాయి. నరేంద్ర మోదీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చేంతవరకు భారత రాజ్యం మొత్తం మీద లౌకికవాద వ్యవస్థగా ఉండేది. సంపన్న బ్రాహ్మిణ్ కుటుంబం నుంచి ప్రభవించిన జవహర్ లాల్ నెహ్రూ స్వతంత్ర భారతదేశ ప్రథమ ప్రధానమంత్రిగా భారతీయ సమాజంలో లౌకికవాద విలువలు విలసిల్లేందుకు విశేషంగా కృషి చేశారు. మనసా, వాచా, కర్మణా లౌకికవాది అయిన నెహ్రూ భారతీయ సమాజం ఎప్పటికీ లౌకికవాద సమాజంగా ఉండిపోవాలని అభిలషించారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రావ్ అంబేడ్కర్ ఒక దళిత కుటుంబంలో జన్మించారు. భారత్ ఒక లౌకికవాద వ్యవస్థగా ఉంటుందని ఆయన రూపొందించిన రాజ్యాంగం ప్రకటించింది. మైనారిటీలకు సకల రక్షణలు కల్పించింది. భారతీయ సమాజంలో అత్యధికంగా ఉన్న హిందువుల ప్రాబల్యం నుంచి మైనారిటీలకు ఎటువంటి ముప్పు వాటిల్లకుండా మైనారిటీ మతస్తులందరికీ భారత రాజ్యాంగం అనేక రక్షణలు కల్పించింది. ఆచరణలో కొన్ని తప్పులు జరిగినప్పటికీ ఆరు దశాబ్దాలకు పైగా రాజ్య వ్యవస్థ, మత సంబంధిత సంస్థలు వేటికవి స్వతంత్రంగా ఉన్నాయి. ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలు, నాస్తికులు మొదలైన వారందరూ సామాజిక జీవితంలో వివక్షలకు గురయినప్పటికీ రాజ్య వ్యవస్థ నుంచి తమ ఉనికికి ఎటువంటి ప్రమాదం వాటిల్ల బోదనే భరోసా వారికి పూర్తిగా ఉండేది. మత మైనారిటీల హక్కులకు భంగం కలిగించే నిర్ణయాలు వేటినీ రాజ్య వ్యవస్థ తీసుకోలేదు. వివక్ష చూపే చర్యలు వేటినైనా రాజ్య వ్యవస్థ తీసుకున్నట్టయితే న్యాయవ్యవస్థ వాటిని తప్పక తిరస్కరించేది. లౌకిక వాద విలువలు, సంప్రదాయాలను నిలబెట్టేది. హిందువులలో అత్యధికులు భారతదేశ మత వైవిధ్యాన్ని బాగా గౌరవిస్తారు. రాజకీయ పార్టీలు పూర్తిగా రాజ్యంగ నిబంధనల ప్రకారం నడుచుకునేవి. అదంతా గతం. ఇప్పుడు పరిస్థితులు భిన్నంగా మారిపోయాయి. లౌకికవాదం ఒక అప్రతిష్ఠాకర పదమై పోయింది. దాని విలువలు, సంప్రదాయాలను ఉపేక్షిస్తున్నారు. ఈ ధోరణి అంతకంతకూ ప్రబలమవుతోంది. ఏదో ఒక మతం ఆలంబనతో గుర్తింపు పొందేందుకు రాజకీయ పార్టీలు పరస్పరం పోటీ పడుతున్నాయి. పార్టీల అధినేతలు లౌకికవాద విలువల గురించి మాట్లాడుతున్నప్పటికీ వారి నేతృత్వంలోని రాజకీయ పార్టీలు తమ మనుగడకై అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయి.మతాధార రాజకీయాలు పెచ్చరిల్లిపోతున్నాయి. ఈ సంకుచిత ధోరణులు ఎంత బలీయంగా ఉన్నాయో కర్ణాటక శాసనసభ ఎన్నికలు స్పష్టం చేశాయి. మాటలు, చేతలతో విద్వేషాన్ని, హింసాకాండను రెచ్చగొట్టే తీవ్రవాద రాజకీయ సంస్థ బజరంగ్ దళ్‌ను బజరంగ్ బలీ (హనుమాన్ భక్తులు)గా పేర్కొనడమే అందుకొక నిదర్శనం. మన రాజకీయ జీవితంలో ఇదొక వైపరీత్యం. శాసనసభ ఎన్నికలలో మత పరమైన అంశాలకు ప్రమేయం కల్పించడమేమిటి? దీన్నెలా అర్థం చేసుకోవాలి? రాజకీయ పోటీని హనుమాన్ భక్తులు, ఇతరుల మధ్య పోటీగా మార్చివేయడమేమిటి? ఈ పరిణామాన్ని గౌరవనీయ ప్రధానమంత్రే ప్రోత్సహిస్తున్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఆయన తన ప్రతీ ప్రసంగాన్ని 'జై బజరంగ్ బలీ' అనే నినాదంతో ఆరంభించి, అదే నినాదంతో ముగించారు! ఈ మతావేశ ప్రచారం ఎంత ప్రమాదకరమైన మలుపు తిరిగిందో మీకు తెలుసా? పోలింగ్ బూత్‌లో ఓటు వేసే ముందు 'జై బజరంగ్ బలీ' అని నినదించాలని ఓటర్లకు భారతీయ జనతా పార్టీ విజ్ఞప్తి చేసింది. ఎన్నికల చట్టాలను ఇంత భయంకరంగా ఉల్లంఘించడమా? ఇలా జరగడం ఇదే మొదటిసారి. అయినప్పటికీ ఎన్నికల సంఘం ఉదాసీనంగా ఉండిపోయింది. బీజేపీ శ్రేణులపై ఎటువంటి చర్య చేపట్టలేదు. ఈ ప్రమాదకర ధోరణిని గర్హించకుండా ఉండడం ఎలా?

# పెరుగుతున్న చైనా పలుకుబడి- తగ్గుతున్న అమెరికా పెత్తనం !



చైనా నిజంగా సూడాన్‌లో వైరి పక్షాల మధ్య రాజీ కుదుర్చుతుందా లేదా అన్నది అనేక అంశాల మీద ఆధారపడి ఉంది. సంక్లిష్టత రీత్యా అది అంత తేలిక కాకపోవచ్చు. సూడాన్ పరిణామాలను గమనించినపుడు అక్కడ భద్రతా దళాల మధ్య హింసాకాండ ప్రబలటమే అమెరికా పెత్తనం దిగజారుడుకు ఒక నిదర్శనం అని, అది ఇటీవల జరుగుతున్న పరిణామాల్లో భాగమే అని కొందరు చెబుతున్నారు. శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు అన్నట్లుగా అమెరికా, దాని అనుచరులుగా ఉన్న ఇతర పశ్చిమ దేశాల ప్రమేయం లేకుండా ప్రపంచంలో ఏదీ జరగదని బలంగా ఉన్న నమ్మకం సడలుతున్నది. ఈ దేశాల నేతలు ఊహించని పరిణామాలు చోటు చేసుకోవటం, అవి పెద్దన్న అమెరికా ప్రమేయం లేకుండా జరగటం పెద్ద చర్చగా మారింది. ఆఫ్రికాలోని కీలక దేశమైన సూడాన్‌లో పారా మిలిటరీ-మిలిటరీ మధ్య కొనసాగుతున్న అంతర్యుద్ధంలో ఇప్పటి వరకు ఆరు వందల మందికి పైగా మరణించగా ఐదు వేల మంది గాయపడినట్లు వార్తలు. గురువారం నాటికి 27 రోజులుగా ఘర్షణ సాగుతోంది. అమెరికా మార్గదర్శకత్వంలో సూడాన్ మిలిటరీ-పారామిలిటరీ మధ్య రంజాన్ మాసంలో కుదిరిన ఒప్పందాలు విఫలమయ్యాయి. దీంతో అక్కడ శాంతి, భద్రతలు భగం కావటానికి కారకులైన వ్యక్తుల మీద ఆంక్షలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ప్రకటించాడు. తరువాత వైరి పక్షాల మధ్య రాజీ కుదిర్చేందుకు చైనా రంగంలోకి దిగుతుందా అన్న చర్చ మొదలైంది. మిలిటరీకి అమెరికా, ఇతర పశ్చిమ దేశాల మద్దతు ఉండగా పారామిలిటరీకి పశ్చిమాసియా, మధ్యప్రాచ్యం లోని కొన్ని దేశాల మద్దతు ఉంది. సంక్లిష్టమైన ఈ వివాదంలో చైనా ఏ పక్షమూ వహించటం లేదన్న ఒక్క సానుకూల అంశం తప్ప సయోధ్య కుదుర్చటం, కుదరటం అన్నది అంత తేలిక కాదు. ఆఫ్రికా సమస్యలను ఆఫ్రికాయే పరిష్కరించుకోవాలి అన్న ఆఫ్రికా యూనియన్ వైఖరిని గౌరవిస్తున్న చైనా ఏ దేశ వివాదంలోనూ ఒక పక్షం వైపు మొగ్గలేదు. ఆఫ్రికాలో పశ్చిమ దేశాల భూ సంబంధ రాజకీయాలకు బలైన దేశాల్లో సూడాన్ ఒకటి. బ్రిటీష్ వలస పాలన నుంచి 1956లో విముక్తి పొందిన తరువాత అక్కడ శాంతి లేదు. అంతకు ముందు ఈజిప్టు ఆక్రమణలో తరువాత బ్రిటీష్ ఏలుబడిలో ఉన్నపుడు దక్షిణ, ఉత్తర సూడాన్ ప్రాంతాలుగా ఉంది. బ్రిటీష్ వారు వైదొలగుతూ ప్రజాభిప్రాయంతో నిమిత్తం లేకుండా రెండు ప్రాంతాలను ఒకే దేశంగా చేశారు. అప్పటి నుంచి దక్షిణ సూడాన్ పౌరులు ప్రభుత్వంలో తమ ప్రాతినిధ్యం పెరగాలని, తమ ప్రాంతానికి స్వయం ప్రతిపత్తి ఇవ్వాలన్న డిమాండ్‌ను ముందుకు తెచ్చారు. అందుకు నిరాకరించటంతో అంతర్యుద్ధం ప్రారంభమైంది. మధ్యలో పది సంవత్సరాలు తప్ప 1956 నుంచి 2005 వరకు అది కొనసాగి ఐదు నుంచి పది లక్షల మంది ప్రాణాలు తీసుకుంది. 2011లో దక్షిణ సూడాన్ స్వతంత్ర దేశంగా అవతరించింది. అవిభక్త సూడాన్‌లో, తరువాత పదకొండు మిలిటరీ కుట్రలు, తిరుగుబాట్లు జరిగాయి. అంతర్యుద్ధంలో పాలకులు కిరాయి మూకలను సమీకరించి డార్ఫర్, ఇతర ప్రాంతాల్లో ప్రజా ఉద్యమాన్ని అణచివేశారు. తరువాత వాటిని 2013లో పారామిలిటరీగా మార్చారు. ఇటీవలి అధికార పంపిణీలో మిలిటరీ నేత, పారామిలిటరీ నేతలు ఇద్దరూ ఒకరి తరువాత ఒకరు అధికార వ్యవస్థను ఆక్రమించారు. పారామిలిటరీని మిలిటరీలో ఎప్పుడు విలీనం కావించాలన్న అంశంపై ఒప్పందానికి భిన్న భాష్యాలు చెప్పి అధికారం కోసం జరిగిన కుమ్ములాటల కారణంగా రెండింటి మధ్య అంతర్యుద్ధం మొదలైంది. జనం నలిగిపోతున్నారు. అణచివేతలో ఇద్దరూ ఇద్దరే. సూడాన్‌లో వర్తమాన పరిణామాలను చూస్తే ఏడు లక్షల మంది పౌరులు నిర్వాసితులైనట్లు ఐరాస సంస్థ వెల్లడించింది. రాజధాని ఖార్టూమ్ పరిసర ప్రాంతాల మీద విమానదాడులు కొనసాగుతున్నాయి. దీంతో ఆ ప్రాంతాలన్నీ ఖాళీగా ఉన్నాయి.మరోవైపు అమెరికా-సౌదీ ప్రతిపాదన మేరకు సౌదీ అరేబియాలోని జెడ్డా నగరంలో మిలిటరీ-పారా మిలిటరీ ప్రతినిధుల మధ్య తొలిసారిగా ముఖాముఖీ కాల్పుల విరమణ చర్చలు జరుగుతూనే ఉన్నాయి. సూడాన్ లోని అనేక ప్రాంతాల్లో ఆకలి కేకలు ప్రారంభమైనట్లు వార్తలు. బ్యాంకులు, ఏటిఎంలు పని చేయటం లేదు. చమురు కొరత, ధరల పెరుగుదలతో జనం సతమతమౌతున్నారు. రాజధానిలో ఎక్కువ ప్రాంతాలు పారా మిలిటరీ ఆధీనంలో ఉన్నాయి. వారిని దెబ్బతీసేందుకు మిలిటరీ వైమానిక దాడులు జరుపుతున్నది. రాజధానిలో కాల్పుల విరమణకు పారామిలిటరీ (ఆర్ఎస్ఎఫ్) అంగీకరించకుండా ఒప్పందం కుదిరే అవకాశం లేదని మిలిటరీ అధికారి అల్ బుర్హాన్ చెప్పాడు. ఆర్ఎస్ఎఫ్ పౌరులను రక్షణగా చేసుకుందని, సేవా కేంద్రాలను ఆక్రమించిందని ఆరోపించారు. విమానాలను కూల్చివేసేందుకు పారా మిలిటరీ క్షిపణులను సంధిస్తున్నట్లు వార్తలు. చైనా నిజంగా సూడాన్‌లో వైరి పక్షాల మధ్య రాజీ కుదుర్చుతుందా లేదా అన్నది అనేక అంశాల మీద ఆధారపడి ఉంది. సంక్లిష్టత రీత్యా అది అంత తేలిక కాకపోవచ్చు. సూడాన్ పరిణామాలను గమనించినపుడు అక్కడ భద్రతా దళాల మధ్య హింసాకాండ ప్రబలటమే అమెరికా పెత్తనం దిగజారుడుకు ఒక నిదర్శనం అని, అది ఇటీవల జరుగుతున్న పరిణామాల్లో భాగమే అని కొందరు చెబుతున్నారు. శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు అన్నట్లుగా అమెరికా, దాని అనుచరులుగా ఉన్న ఇతర పశ్చిమ దేశాల ప్రమేయం లేకుండా ప్రపంచంలో ఏదీ జరగదని బలంగా ఉన్న నమ్మకం సడలుతున్నది. ఈ దేశాల నేతలు ఊహించని పరిణామాలు చోటు చేసుకోవటం, అవి పెద్దన్న అమెరికా ప్రమేయం లేకుండా జరగటం పెద్ద చర్చగా మారింది.

ఇరాక్ మీద దాడి చేసి అమెరికా చేతులు కాల్చుకుంది. ఇప్పుడు అక్కడ అమెరికా పలుకుబడి ఎంత అన్నది ప్రశ్నార్థకం. తరువాత ఆఫ్ఘనిస్తాన్ నుంచి అవమానకరంగా తాలిబాన్లకు సలాం కొట్టి బతుకు జీవుడా అంటూ ఎక్కడి ఆయుధాలను అక్కడే వదలి కట్టుబట్టలతో అమెరికా మిలిటరీ పారిపోవటం తెలిసిందే.అది శిక్షణ ఇచ్చిన మిలిటరీ కూడా అమెరికాను ఆదుకోలేకపోయింది. దీని అర్థం అమెరికా కథ ముగిసినట్లు కాదు. రెండు ప్రపంచ యుద్ధాల్లో మిగతా దేశాలతో పోల్చితే అమెరికా లాభపడింది తప్ప నష్టపోయింది లేదు. తిరుగులేని మిలిటరీ, ఆర్థిక శక్తిగా ఎదిగింది. ఐరోపా పునరుద్ధరణ పేరుతో 13 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టి నాటో మిలిటరీ కూటమి పేరుతో ఐరోపాను తన చక్రబంధంలో బిగించుకుంది. ఇతర ఖండాలను కూడా తన కౌగిలిలోకి తెచ్చుకొనేందుకుగాను 80 దేశాలలో 800 మిలిటరీ కేంద్రాలను ఏర్పాటు చేసుకుంది. అట్లాంటిక్ సముద్రంలో ఆరవ నౌకాదళాన్ని, పసిఫిక్-హిందూ మహా సముద్రంలో సప్తమ నౌకాదళం, పర్షియన్ గల్ఫ్‌లో పంచమ నౌకదళాన్ని మోహరించింది. అంటే అన్ని ఖండాల చుట్టూ త్రివిధ దళాలను మోహరించింది. దానికి గాను రకరకాల సాకులు చెబుతున్నది. ఇదంతా ఒక్క ముక్కలో చెప్పాలంటే కమ్యూనిజం, దానికి ఆలవాలంగా ఉన్న పూర్వపు సోవియట్ , వర్తమాన సోషలిస్టు చైనా, ఇతర సోషలిస్టు దేశాల పలుకుబడిని నిరోధించేందుకు అని ప్రపంచాన్ని నమ్మించింది. ఇంతటి శక్తి కలిగి ఉండి కూడా 1960,70 దశకాల్లో వియత్నాం కమ్యూనిస్టు మిలిటరీ, గెరిల్లాల చేతుల్లో చావుదెబ్బతిన్నది. ఆఫ్ఘనిస్తాన్‌లో తాను పెంచి పోషించిన తాలిబాన్ల చేతుల్లో అవమానాలపాలైంది. ఇప్పుడు ఉక్రెయిన్లో అక్కడి మిలిటరీ, కిరాయి మూకలకు ఆయుధాలు అందిస్తూ పరోక్షంగా పోరు సాగిస్తున్నది. అదే చైనాను చూస్తే ఆఫ్రికాలోని జిబౌటీలో అనేక దేశాలతో పాటు తాను కూడా ఒక సైనిక కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఇదిగాక మయన్మార్ బంగాళా ఖాతంలోని కోకో దీవుల్లో, సంకేతాలను పసిగట్టే ఒక కేంద్రాన్ని, తూర్పు తజికిస్తాన్, లావోస్, దక్షిణ చైనా సముద్రంలో ఒక ఆరు చిన్న మిలిటరీ పోస్టులను ఏర్పాటు చేసింది. అమెరికా తన మిలిటరీని చూపి ప్రపంచాన్ని భయపెడుతుంటే చైనా తన దగ్గర ఉన్న మిగులు డాలర్లను ప్రపంచంలో వివిధ దేశాల్లో మౌలిక సదుపాయాలు, ఇతర పథకాల మీద ఖర్చు పెడుతున్నది, రుణాలు ఇస్తున్నది. ఆర్థిక, మిలిటరీ, సాంకేతిక పరిజ్ఞాన రంగాల్లో ఎంతో ముందున్న తమ దేశం క్రమంగా తన పలుకుబడిని ఎందుకు కోల్పోతున్నదనే చర్చ అటు అమెరికాలోనూ ఇటు ప్రపంచంలోనూ రోజు రోజుకూ బలపడుతున్నది. సోవియట్ కూలిపోయి, కమ్యూనిస్టుల ప్రాబల్యం తగ్గగానే చరిత్ర ముగిసింది, పెట్టుబడిదారీ విధాన ప్రవాహానికి ఎదురు లేదు, ప్రచ్ఛన్న యుద్ధంలో తమదే గెలుపు అని అమెరికా ప్రకటించుకున్న తరువాత గడచిన మూడు దశాబ్దాల్లో చరిత్ర వేరే విధంగా నమోదౌతున్నది. అమెరికా విధాన నిర్ణేతలు, వ్యూహకర్తలు కలలో కూడా ఊహించని పరిణామాలు జరుగుతున్నాయి. అమెరికా ఆటకు అనుగుణంగా చైనా నడుచుకుంటుందని భావించి 1970 దశకంలో దాన్ని అసలైన చైనాగా గుర్తించారు. తరువాత 2001లో ప్రపంచ వాణిజ్య సంస్థలోకి అనుమతించారు. అప్పుడు చైనా విదేశీ మారక ద్రవ్య నిల్వలు కేవలం 200 బి.డాలర్లు మాత్రమే, అవి 2023 జనవరి నాటికి 3,379 బి.డాలర్లకు చేరాయి. ఇంత భారీ మొత్తం ఉంది కనుకనే అనేక దేశాల్లో పెట్టుబడులు పెట్టేందుకు చైనాకు అవకాశం వచ్చింది. వాటి కోసం మొహం వాచి ఉన్న దేశాలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నాయి. వందల కోట్ల డాలర్లను పెట్టుబడులు, అప్పుగా తీసుకుంటున్నాయి. ఎక్కడా మిలిటరీ కేంద్రాలను పెట్టటం లేదు గనుక దాని మీద అనుమానాలు కూడా లేవు. ఇస్లామిక్ దేశాల మధ్య షియా-సున్నీ విబేధాలను రెచ్చగొట్టి అన్ని దేశాలను తన అదుపులో ఉంచుకోవాలని చూసింది. చివరికి దానికి కూడా తెరపడింది. షియా ఇరాన్-సున్నీ సౌదీ అరేబియాలను చైనా దగ్గరకు చేర్చింది. ఆ ప్రాంతంలో కొనసాగుతున్న ఘర్షణలకు తెర పడేందుకు ఆ ఒప్పందం దోహదం చేస్తుందని భావిస్తున్నారు. ప్రాంతీయ, దేశాల అంతర్గత వివాదాలకు దూరంగా ఉండటమే చైనా పలుకుబడిని పెంచుతున్నవాటిలో ఒకటి.నాటోలో భాగంగా అమెరికాతో స్నేహం చేస్తూనే ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ ఇటీవలి బీజింగ్ పర్యటనలో మాట్లాడిన తీరు అమెరికాను బిత్తరపోయేట్లు చేసింది. తన వెనుక ఉన్న వారు ఎప్పుడేం చేస్తారో అన్న అనుమానాలను పెంచింది.

తైవాన్ అంశంపై అమెరికా బాటలో నడిచేది లేదని, చైనాతో వ్యూహాత్మక భాగస్వామ్య కలిగి ఉంటామని మాక్రాన్ చెప్పాడు. వందల కోట్ల లాభదాయక ఒప్పందాలను ఫ్రెంచి కంపెనీలకు సాధించటంలో మాక్రాన్ చొరవ చూపాడు. ఒక్క ఫ్రాన్సే కాదు జర్మనీ వైఖరి కూడా అలానే ఉంది. డాలరు పెత్తనానికి తెరదించాలన్న అభిప్రాయం రోజు రోజుకూ బలపడుతున్నది. నిజానికి అనేక దేశాల మీద ఆంక్షలు విధిస్తూ అమెరికా దాన్ని ముమ్మరం చేస్తున్నది. మొత్తం మీద చూసినపుడు నూతన ప్రపంచ వ్యవస్థ రూపుదిద్దు కుంటున్నది. అది అమెరికా-పశ్చిమ దేశాల కేంద్రంగా జరగటం లేదు. ఏక ధ్రువ కేంద్రానికి బదులు రెండు లేదా అంతకు మించి ఎక్కువ అధికార కేంద్రాలున్నపుడు దేశాలకు ఎంచుకొనే అవకాశాలు పెరుగుతాయి. 'సాయుధ వివాదాన్ని మరింతగా కొనసాగించటంలో రెండు శక్తులకు పరస్పర ప్రయోజనం ఉంది, దీన్ని సాకుగా చూపి పౌరశక్తులకు అధికారాన్ని బదలాయించకుండా చూస్తున్నాయని' సూడాన్ కమ్యూనిస్టు పార్టీ విదేశాంగ వ్యవహారాల కార్యదర్శి సాలె మహమ్మద్ సూడాన్ పరిణామాలపై చెప్పారు. ఈ వివాదంలో ఆర్ఎస్ఎఫ్‌కు మద్దతు ఇవ్వటం ద్వారా ఎఫ్ఎఫ్‌సి కూటమి తన విశ్వసనీయతను కోల్పోయిందని గతంలో ఆ సంస్థలో ఒక ప్రధాన భాగస్వామిగా ఉండి తరువాత వెలుపలికి వచ్చిన కమ్యూనిస్టు పార్టీ స్పష్టం చేసింది. ఈ సంక్షోభం నుంచి గట్టెక్కాలంటే విప్లవ కార్యాచరణకు తిరిగి ఉపక్రమించటం, ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పరచటం తప్ప మరొక మార్గం లేదని కూడా పేర్కొన్నది.

## పర్యావరణ రహిత శైలిపై అవగాహన సదస్సు...




రాజుపాలెం ప్రజాపాలన ప్రతినిధి: దేవరంపాడు ఏకో పార్కు నందు పర్యావరణ రహిత శైలిపై అవగాహన సదస్సు జరిగింది ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా డిప్యూట్ రేంజర్ ఆఫీసర్ నీలిమ దేవి పాల్గొని మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువులను ప్రభుత్వం నిషేధించటం అయిందని బహిరంగ ప్రదేశంలో వాటిని వేయకూడదని ఇంధనం పొదుపు పరిసరాలు పరిశుభ్రత ఆహారం అలవాట్లు మార్పులు గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి గుండ్లపల్లి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎస్. గోవిందరాజులు సభాధ్యక్షులుగా నిర్వహించారు అవగాహన కల్పించి వారిచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవరంపాడు దేవా స్థాన ఈవో గుర్రం శ్రీనివాసరెడ్డి మండల వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ ఏపూరి శ్రీనివాసరావు దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ గరికపాటి శంకర్రావు భక్తుల యేసు బాబు వర్ల సాంబశివరావు అల్లా బక్షులు పాల్గొన్నారు.

## ముప్పాళ్ళ మండలం తొండపి గ్రామ శివాలయ గుడి కమిటీ వారి ఆహ్వానం



నత్తైనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: నత్తైనపల్లి నియోజకవర్గం నాయకులు శ్రీ బొర్రా వెంకట అప్పారావు గారు తొండపి గ్రామంలోని శివాలయాన్ని దర్శించుకోవడం జరిగినది. నూతన శివాలయానికి ప్రతిష్టకు మరియు అంకమ్మ తల్లి ఆలయం ప్రతిష్టకు సంబంధించి జనసేన పార్టీ నాయకులు శ్రీ బొర్రా వెంకట అప్పారావు గారు 50002 వేల రూపాయలు విరాళాన్ని అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముప్పాళ్ళ మండల అధ్యక్షులు సిరిగిరి పవన్ కుమార్, రాజుపాలెం మండల అధ్యక్షులు తోట నర్సయ్య , సత్తైనపల్లి రూరల్ మండలం అధ్యక్షులు నాదెండ్ల నాగేశ్వరరావు, సత్తైనపల్లి కౌన్సిలర్ రంగి శెట్టి సుమన్ , మాజీ సర్పంచ్ చిలకాసత్యం, దమ్మాలపాడు సర్పంచ్ వెంకటేశ్వర్లు, రుద్ర జడ బుల్లబ్బాయి, జన సైనికులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు





కారంపూడి... మే14... ప్రజాపాలన... ప్రతినిధి :మండలంలోని వేపకం పల్లి సత్రం వద్ద ఆంజనేయ స్వామి నాగార్జునసాగర్ కుడి కాలువ పక్కన మిట్ట మీద ఆంజనేయ స్వామి అంకాలమ్మ గుడి సెంటర్లో శ్రీ వీరాంజనేయ స్వామి పలు ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా ఉదయాన్నే అభిషేకములు అర్చనలు ఆకు పూజ ప్రత్యేక పూజలతో స్వామివారికి పూజలు నిర్వహించారు మహిళా భక్తుల చే హనుమాన్ చాలీసా పారాయణం అనంతరం భారీ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో పలు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ ప్రతి అడుగు అధికార పార్టీ నాయకుల గుండెల్లో పిడుగు: మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ మే 15 ప్రజాపాలన ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ నాయకులు నారా లోకేష్ పాదయాత్ర సోమ వారంతో వంద రోజులు మైలురాయిని దాటుతున్న సమయంలో పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కార్యాలయంలోతెదేపా నేతలు నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావుతో కలసి ఒక మీడియా సమావే శం ఏర్పాటు చేసి ఈ సమావేశంలో భాగంగా ఆమె మాట్లాడుతూలోకేష్ గారు చేస్తున్న యువగళం పాద యాత్ర ఇప్పుడు ప్రజా గళమైందన్నారుజనవరి 27న మొదలైన పాదయాత్రకు అడుగడుగునా ప్రజలు నీరా జనం పలికారన్నారుపలు సామాజిక వర్గీయులు, గ్రా మాల ప్రజలు, రైతులు, యువతతో ఇలా అనేకమంది తో లోకేష్ సమావేశమై వారి సమస్యలను అడిగి తె లుసుకొని.. తాము అధికారంలోకి రాగానే అన్ని సమ స్యలు తీర్చుతామంటూ హామీ ఇస్తూ ముందుకు సా గుతున్నారు 15వ తేదీకి 100 రోజుల మైలురాయిని చేరనుంది. దీంతో పాదయాత్రకు సంఘీభావంగా 175 నియోజకవర్గాల్లో రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం టీడీపీ శ్రేణులు పాదయాత్రలు చేయాలని నిర్ణయించా రని తెలిపారు. ఈ లోకేష్ పాదయాత్ర అధికార పార్టీ నాయకుల గుండెల్లో పిడుగులాగా ఏర్పడిందని ఆమె తెలిపారుసోమవారంనాలుగు గంటల నుండి పరి టా ల సాయిబాబా దేవాలయం నుంచి కంచికచర్ల మండ ల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వరకు పా దయా త్ర చేస్తున్నట్లు తెలిపారు

## మెరుగైన సమాజ నిర్మాణంలో మాతృమూర్తులదే ప్రధాన భూమిక

### అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ జి. రమేష్




విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి: సుదీర్ఘ కాలంగా సామాజిక సేవలందిస్తూ, స్ఫూర్తి ప్రదాతలుగా నిలిచిన మహిళామణులను అను మై బేబీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. మాతృ దినోత్సవ నేపథ్యంలో ఎనికేపాడులోని అను మై బేబీ హాస్పిటల్లో శనివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ సేవా సంస్థలకు సారథ్యం వహిస్తున్న మహిళలను ఈ సందర్భంగా సన్మానించారు. ఆర్థిక సమతా మండలి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ జి. మారు, బీ బెస్ట్ ఎడ్యుకేషన్ అండ్ ఇమిగ్రేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కరంబీర్ కౌర్, అమృతహస్తం ఛారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ దారా కరుణశ్రీ, ఇన్నర్ వీల్ దివాస్ ప్రెసిడెంట్ కొడాలి కవితలను సత్కరించారు. ఈ సందర్భంగా అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ జి. రమేష్ మాట్లాడుతూ, వివిధ సంస్థల ద్వారా నిరంతర సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న మహిళామణులను ఆదర్శంగా తీసుకుని, ప్రతిఒక్కరూ సేవాస్ఫూర్తిని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. మెరుగైన సమాజ నిర్మాణంలో మాతృమూర్తులదే ప్రధాన భూమిక అని అన్నారు. సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. మాతృమూర్తులు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటే మొత్తం కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటుందని డాక్టర్ రమేష్ తెలిపారు. అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ జి. శ్రీదేవి మాట్లాడుతూ, అను మై బేబీ హాస్పిటల్లో అత్యాధునిక ప్రసూతి, స్త్రీ, శిశు సంరక్షణ చికిత్సలను అందిస్తున్నామని వివరించారు. గర్భధారణ అంటే ఆరోగ్య రుగ్మతతో హాస్పిటల్లో చేరడం కాదని.. గర్భధారణ నుంచి ప్రసవం వరకు, ఓ వేడుకలా జరుపుకునేలా అను మై బేబీలో వినూత్నమైన చికిత్సలకు రూపకల్పన చేశామని తెలియజేశారు. అనేక హైరిస్క్ ప్రెగ్నెన్సీ కేసుల్లో విజయవంతంగా చికిత్సలందించామని అన్నారు. మాతృ దినోత్సవ సందర్భంగా సమాజ సేవకులైన మహిళామణుల స్ఫూర్తితో ప్రజలకు మెరుగైన సేవలందించడంలో పునరంకితమవుతామని డాక్టర్ జి. శ్రీదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమత్ జయంతి వేడుకలు



మచిలీపట్నం కల్చరల్ 14 ప్రజాపాలన: నగరంలో వివిధ దేవాలయాల్లో హనుమత్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఈడేపల్లి హనుమాన్ దేవాలయంలో హనుమత్ విగ్రహానికి అప్పాలు గారెలు దండలతో అలంకరించారు. పూజలు నిర్వహించారు. స్థానిక పరాస్ పేట లో వేంచేసి ఉన్న శ్రీ హనుమాన్ దేవాలయం లో స్వామివారికి పూజలు అభిషేకాలు నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. దేవాలయ ప్రాంగణం అంతా హనుమాన్ చాలీసా తో , శ్రీ హనుమాన్ జై హనుమాన్ అంటూ మార్మోగింది. హనుమాన్ పారాయణంలో భక్తులు విశేష సంఖ్యలో విచ్చేసి, ఉదయం నుండి నిరంతరాయంగా దర్శించుకోవడం జరిగింది. వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా ప్రముఖ వ్యాపారవేత్త, వైసీపీ నాయకులు ఎండూరి సురేష్ ఆధ్వర్యంలో, వాసవి క్లబ్ సౌజన్యంతో భక్తులకు నిరంతరాయంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఆలయ ప్రాంగణంలో షామియానాలను వేసి భక్తులకు ఏ విధమైన ఇబ్బంది కలగకుండా నిర్వాహకులు సకల సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఆలయ ఈవో తిక్కిశెట్టి మోహన్ రావు ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయం లో కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. అలాగే నగరంలోని మాచవరం, వలందపాలెం, ముస్తాఖాన్ పేట, తదితర దేవాలయాల్లో ఆంజనేయ స్వామికి విశేష పూజలు చేశారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు.

## గుడ్లవల్లేరులో వెనిగండ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా హనుమాన్ జయంతి



ప్రజపాలన, గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు వార్పు రోడ్డులోని ఆంజనేయస్వామి వారి ఆలయం వద్ద జరిగిన హనుమాన్ జయంతి కార్యక్రమం సందర్భంగా వెనిగండ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 500 మందికి అన్న సమారాధన కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు వెనిగండ్ల రాము ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వల్లభనేని వెంకట సుబ్బారావు, ఈడుపుగంటి ఉమామహేశ్వరరావు, మురాల సుబ్రహ్మణ్యేశ్వర రావు పాల్గొన్నారు. అలాగే చేపల మార్కెట్ వీరాంజనేయ యూత్ మరియు భక్త బృందం ఆధ్వర్యంలో అన్న సమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భోగరాజు పట్టాభి స్మారక భవనం నిర్మాణం జరిగేనా?

### మాజీ డిప్యూటీ స్పీకర్ ,టి.డి.పి. రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేదవ్యాస్. జన సేన పార్టీ మచిలీపట్నం ఇంఛార్జి బండి రామ కృష్ణ..



మచిలీపట్నం టౌన్ మే 14 ప్రజాపాలన :భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణంలో జాప్యం ఎందుకు? అసలు నిర్మాణం జరిగేనా ? అంటూ మాజీ డిప్యూటీ స్పీకర్, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేదవ్యాస్, జనసేన పార్టీ బందరు నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రామకృష్ణలు, సంయుక్త ప్రకటనలో మీడియాకు తెలిపారు. ఆదివారం బూరగడ్డ వేదవ్యాస్, బండి రామకృష్ణ లు వారి వారి పార్టీ శ్రేణులతో కలిసి, సంయుక్తంగా భోగరాజు కాంస్య విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బూరగడ్డ వేదవ్యాస్, బండి రామ కృష్ణ మాట్లాడుతూ అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు, ఆంధ్ర బ్యాంక్, ఆంధ్ర ఇన్సూరెన్స్ కంపెనీల వ్యవస్థాపకుడు భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనానికి మచిలీపట్నం నగరంలో స్థలం కేటాయించి ఏ విధమైన పనులు ప్రారంభించకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. పట్టాభి స్మారక భవనానికి మ్యూజియం కి, ఇప్పటివరకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయకపోవడం దారుణమన్నారు. ఆ మహనీయునికి ఇచ్చే గౌరవం ఇదేనా? అని ప్రశ్నించారు. ఆంధ్ర బ్యాంకు మొట్టమొదటి స్థాపించింది మచిలీపట్నంలోనే అని అంచెలంచెలుగా ఎదిగి దేశ వ్యాప్తంగా అనేక శాఖలు ఏర్పాటు చేసి సేవలు అందించిందని అన్నారు. తెలుగు వారి పేరుతో బ్యాంకు స్థాపించిన మహనీయులు భోగరాజు పట్టాభి సీతారామయ్య అన్నారు. వీరు జాతీయ నాయకులని, ఇలాంటి నాయకులను గౌరవించుకోవడం మనందరి విద్యుక్త ధర్మం అని వేదవ్యాస్ అన్నారు. భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనం నిర్మించకపోవడం పట్ల అన్ని పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పనులు ప్రారంభిస్తుందో , లేదో ఆలోచించుకోండి అని సవాల్ విసిరారు. ఆ మహనీయ సేవలు గుర్తించిన యూనియన్ బ్యాంక్ పట్టాభి ఆడిటోరియం కి మ్యూజియం నిమిత్తం, 40 కోట్ల రూపాయలు ఇస్తామని ముందుకు రావడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇప్పటికైనా పట్టాభి స్మారక భవనాన్ని వెంటనే నిర్మించాలని వేదవ్యాస్ అన్నారు. టిడిపి నాయకులు జనసేన నాయకులు కలిసి సంయుక్తంగా పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్పొరేటర్ పినిశెట్టి ఛాయాదేవి , టిడిపి నాయకులు బూరగడ్డ శ్రీ కుమార్ , కాగిత చంటి ,కాగిత దుర్గారావు ,బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు వి. రామకృష్ణారావు, పివీ ఫణి కుమార్, గుమ్మడి విద్యాసాగర్, జనసేన నాయకులు గద్దం రాజు, వంపుగడపల చౌదరి, పెద్ద ఎత్తున టిడిపి శ్రేణులు, జన సైనికులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ మే 14 ప్రజా పాలన ప్రతినిధి పట్టణ శివా రు అడవిరావుల పాడు రోడ్ లో కురగంటి వారి కండ్రిక నందు శ్రీ దాసాంజనేయ స్వామి క్షేత్రంలో హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కా ర్యక్రమాలలో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగ న్ మోహన్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు అనంతరం ఎమ్మెల్యేని శ్రీ దాసాంజనేయ స్వా మి ఆలయ కమిటీ సభ్యులు శాలువతో సత్కరించా రుఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్కాంగ్రెస్పార్టీనాయకులు పాల్గొన్నారు

## యంత్ర శిఖర ధ్వజ స్తంభపునః ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా ఆయుర్వేద వైద్య శిబిరం




సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: పల్నాడు జిల్లా సత్తనపల్లి నియోజకవర్గం ముప్పాళ్ళ మండలం తొండపి గ్రామంలో సుమారు 6 కోట్ల రూపాయల వ్యయంతో గ్రామ దేవత అద్దంకమ్మ తల్లి మరియు భీమేశ్వర స్వామి వీరభద్ర స్వామి వినాయక స్వామి అంకమ్మ తల్లి.నవగ్రహ మండపం పునః ప్రతిష్ట . అద్ద0కమ్మ. బొడ్రాయి. పోలేరమ్మ తల్లి. పోతురాజు మహాలక్ష్మమ్మ.తల్లి దేవస్థానములో మే 14వ తేదీ ఆదివారం ఉదయం 9.29 లకు జరుగింది . ఈ సందర్భంగా మే14.వ తేదీ ఆదివారం ఉదయం 9. గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు శ్రీమతి డాక్టర్ పద్మజాతి , ప్రాంతీయ ఉపసంచాలకులు గారి ఆదేశానుసారము ఆయుష శాఖ ఆయుర్వేద బెల్లంకొండ డాక్టర్ ఆర్ శ్రీనివాస్ మరియు డాక్టర్స్ సరళ , కాంచన, స్వర్ణలత, ,గార్ల వారి (బృందం) సిబ్బంది ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్య శిబిరం జరుగింది.594 ప్రజలకు భక్తులందరికి ఆయుష్ వైద్య సేవలు అందించడం జరిగింది . వారికి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కొండ్రు హనుమంతరావు కంబాల శ్రీనివాస్ గ్రామ పెద్దలు, సహకారాన్ని అందించారు ఆయుష్ సిబ్బంది జిలాని రమేష్ రాజశేఖర్ మౌలాబి మరియు యోగా టీచర్లు హనుమంతరావు నాయక్, మల్లారెడ్డి, కోటేశ్వరమ్మ పద్మజ పాల్గొన్నారు

## టిడిపి నాయకుల దాడిలో గాయపడిన వారిని పరామర్శించిన ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్, ఎమ్మెల్యేజగన్మోహనరావు





నందిగామ 14 ప్రజాపాలన ప్రతినిధి వీరులపాడుమం డలంపరి ధిలో బోడవాడ గ్రామంలో గత రాత్రి తెలు గుదేశం గుండాల దాడిలో గాయపడిన వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శీలం ఉదయ భాస్కర్ రెడ్డి, శీలం నాగిరెడ్డి, రాయల అనురాధలను శాస నసభ్యు లు మొండితోక జగన్ మోహన్ రావు శాసన మండలి సభ్యుల మొండితోక అరుణ్ కుమార్ ఆదివారం ప్ర భుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ గ్రామాల్లో అలజ డులు సృ ష్టించి తెలుగుదేశం పార్టీ వారు దాడులకు తెగబడు తున్నారని, ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో విభే దాలు సృష్టించి గొడవలు చేయటమే లక్ష్యంగా తెలు గుదేశం గుండాలు అల్లర్లు చేస్తున్నారని తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హ యాంలో నందిగామ నియోజకవర్గంలో గ్రామాల్లో ఎ టువంటి విభేదాలు లేకుండా, ఏ టిడిపి నాయకుడి పై దాడులు లేకుండా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో పరి పాలన చేస్తున్నామన్నారు. అయినప్పటికీ తెలుగు దేశం గూండాలు ఈ విధంగా మహిళలపై దాడులు చేయడం, భయభ్రాంతులకు గురి చేసేలా విధ్వంస వాతావరణాన్ని సృష్టించటం దుర్మార్గమన్నారు. వై సిపి నాయకులపై, మహిళలపై పై దాడి చేసిన టిడిపి గుండాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకో వాల న్నారు ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# అట్టహాసంగా ప్రారంభమైన ఎన్టీఆర్ జాతీయస్థాయి క్రికెట్ టోర్నీ

- ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా జాతీయ స్థాయి క్రికెట్ పోటీలు
- ఏలూరి యూత్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ చారిటబుల్ ట్రస్ట్ తరపున ఉత్సాహంగా పోటీల నిర్వహణ
- 10 రాష్ట్రాల నుంచి హాజరైన క్రీడాకారులు
- ఎన్టీఆర్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల, భారీ మోటర్ సైకిల్ ర్యాలీ
- ఎన్టీఆర్ జీవితాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలి
- క్రికెట్ పోటీల ప్రారంభోత్సవంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య, చీరాల నియోజకవర్గ ఇన్చార్జి ఎం.ఎం.కొండయ్య



పర్చూరు, మే 14, ప్రజాపాలన : ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా, ఆదివారం పర్చూరు వేదికగా, జాతీయస్థాయి క్రికెట్ పోటీలు, అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సారథ్యంలో, ఏలూరి యూత్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఎన్టీఆర్స్ టి20 బిగ్గెస్ట్ ఇండియా లెవెల్ టోర్నమెంట్ ఈనెల 21వరకు జరగనున్నాయి. ఈ క్రీడా పోటీలను, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి దామచర్ల సత్య, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎం.ఎం.కొండయ్య లు ప్రారంభించారు. తొలుత పర్చూరు బొమ్మ ల సెంటర్లో, విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారకరామారావు, రాజ్యాంగనిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ తాతా జయప్రకాశ్ నారాయణ, రాష్ట్ర కార్యదర్శులు సలగల రాజశేఖర్‌బాబు, దాసరి ఉషారాణి, దేవతోటి నాగరాజులతో కలిసి, దామచర్ల సత్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ మోటార్‌సైకిల్ ర్యాలీగా బయలుదేరి ,వై జంక్షన్ వద్ద అభయాంజనేయస్వామి ఆలయంలో, దామచర్ల సత్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బైక్ ర్యాలీగా స్టేడియంకు చేరుకున్నారు. ర్యాలీలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు, ఎమ్మెల్యే ఏలూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**రిబ్బన్ కట్ చేసి పోటీలు ప్రారంభించిన సత్య, కొండయ్యలు**

జాతీయ స్థాయి క్రికెట్ పోటీలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య, టీడీపీ చీరాల నియోజక వర్గ ఇన్చార్జ్ ఎం.ఎం. కొండయ్య ప్రారంభించారు. తొలి పోటీలలో ఎస్‌డబ్ల్యుసిసి తిరుపతి, ప్రభు లెవెల్ బ్రదర్స్ కామారెడ్డి పోటీ పడగా, టాస్ గెలిచి, కా మారెడ్డి రెడ్డి జట్టు బ్యాటింగ్ కి దిగింది. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉత్సాహపరిచేందుకు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దామచర్ల సత్య బ్యాటింగ్ చేయగా, తెలుగుదేశం పార్టీ చీరాల నియోజకవర్గ ఇంచార్జ్ ఎం.ఎం.కొండయ్య బౌలింగ్ చేశారు.

**ఎన్టీఆర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి.**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, స్వర్గీయ నందమూరి తారకరామారావు జీవితాన్ని నేటి యువత ఆద ర్శంగా తీసుకోవాలని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య, తెలుగుదేశం పార్టీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జ్ ఎం.ఎం.కొండయ్య అన్నారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా, ఆ మహనీయుని పేరు మీద, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పర్చూరులో జాతీయస్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం, ఆంధ్రప్రదేశ్ కే గర్వకారణం అన్నారు. తారక రాముని స్ఫూర్తితో, రాజకీయాల్లోకి వచ్చిన ఎమ్మెల్యే ఏలూరి, నేటి యువతకు ఆదర్శమన్నారు. యువతను రాజకీయంగా, క్రీడాపరంగా ప్రోత్సహిస్తూ, అందరి అభిమానాన్ని,ఎమ్మె ల్యే ఏలూరి చూరగొన్నాడన్నారు. అనేక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తూ, ఏలూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్టు ద్వారా, ఉచిత కంటి వైద్య శిబిరాలు, మెగా రక్తదాన శిబిరాలు, మెగా వైద్య శిబిరాలు నిర్వహించారన్నారు. నూతనంగా ఏలూరి యూత్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ చారిట బుల్ ట్రస్ట్ ద్వారా, యువ కళా కారులు, క్రీడాకారులను ప్రోత్సహించేలా, ట్రస్ట్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రాజకీయాలక తీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో, ఎమ్మెల్యే ఏలూరికి సాటి లేరని, పలువురు వక్తలు కొనియాడారు.

**పర్చూరు లో పండుగ వాతావరణం**

ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలలో సందర్భంగా, జాతీయస్థాయి పోటీలకు ఆతిథ్యమిస్తున్న పర్చూరు సెంటర్ కోలాహలంగా మారింది. వివిధ రాష్ట్రాల నుంచి, పెద్ద ఎత్తున క్రీడాకారులు, పర్చూరు రావడంతో క్రీడా సందడి మొదలైంది. ఎన్టీఆర్ బిగ్గెస్ట్ టి-20 టోర్నమెంట్ కు పర్చూరు వేదిక కావడంతో, ఒక్కసారిగా పండుగ వాతావరణం నెలకొంది. బొమ్మల సెంటర్లో ఎన్టీఆర్, అంబేద్కర్ విగ్రహాలకు, పూలమాలలు వేసి నిర్వ హించిన ర్యాలీ ఉత్సాహంగా సాగింది.

**నేతలకు ఘన స్వాగతం**

ఎమ్మెల్యే ఏలూరి సారథ్యంలో,పర్చూరు వేదికగా నిర్వహించిన, జాతీయ స్థాయి క్రీడా పోటీలకు, హాజరైన అతిథులకు ఘనస్వాగతం పలికారు. అనంతరం మెమెంటోలు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏలూరి యూత్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ నిర్వాహకు లు తులసి శ్రీనివాసరావు, హరిప్రసాద్, చింపయ్య, మండల పార్టీ అధ్యక్షులు షేక్. షంషుద్దీన్, నల్లపునేని రంగయ్య చౌదరి, నాయుడు హను మంతరావు, పొద వీరయ్య, తిరుమలశెట్టి శ్రీహరి, తాటి నాగేశ్వరరావు, పర్చూరు నగర అధ్యక్షుడు అగ్ని గుండాల వెంకటకృష్ణ, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**3 వికెట్స్ తో ఎస్.డబ్ల్యూ.సి.సి తిరుపతి విజయం**

ప్రభు 11 బ్రదర్స్ కామారెడ్డి, ఎస్‌డబ్ల్యుసిసి తిరుపతి జట్లు పోటీకి దిగగా, ప్రభు లెవెన్ బ్రదర్స్ కామారెడ్డి తొలుత బ్యాటింగ్ కు దిగి, 16 ఓవర్లలో 147 పరుగులు తీశారు. 20 బాల్స్‌లో, ఆరు ఫోర్స్, ఒక సిక్స్‌తో,మొత్తం 43 రన్స్ చేసిన షేక్ యాసర్, 39 బాల్స్ లో ఐదు ఫోర్స్, ఒక సిక్స్‌తో సచిన్ 53 రన్స్ తీసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కానీ 3 వికెట్స్ తో ఎస్.డబ్ల్యూ.సి.సి తిరుపతి విజయం సాధించింది. 45 బాల్స్ లో, 68రన్స్ సాధించిన వై.తేజా రెడ్డి (ఎన్.డబ్ల్యూ.సి.సి తిరుపతి )ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచారు.

మధ్యాహ్నం మ్యాచ్ లో గుంటూరు పోలీస్ 11 వర్సెస్ గుంటూరు మలినేని గుంటూరు పోటీ పడి, మొదట టాస్ గెలిచిన మలినేని గుం టూరు జట్టు వారు, 16ఓవర్లో 123 పరుగులు సాధించి, 9వికెట్స్ కోల్పోయారు.గుంటూరు పోలీస్ లెవెన్ బౌలింగ్ నారాయణ పసుపులేటి 3ఓవర్లలో 20 రన్స్ చేసి, 3వికెట్లు తీశారు. డీకే 21 బాల్స్ లో, 7ఫోర్ల తో, 39పరుగులు తీసి విజయపథం వైపు దూసుకు వెళ్తున్నారు.

## ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తన వంతుగా 10 వేలు విరాళంగా అందజేసిన దొడ్డా విజయ



గోకవరం, ప్రజా పాలన మే 14 : గోకవరం ప్రెస్ క్లబ్ అభివృద్ధి కోసం మండలంలోని రంపఎర్రంపాలెం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు దొడ్డా విజయ భాస్కర్ పదివేల రూ.లు విరాళాన్ని అందజేశారు. ఆదివారం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన తర్వాత ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రౌతు పండు, గంధం బాబురావు చేతులకు విరాళాన్ని అందజేశారు. తాను ప్రెస్ క్లబ్ నిర్మాణంలో తన వంతుగా ఈవిరాళం అందిస్తున్నట్లు విజయ భాస్కర్ వెల్లడించారు. తాను రాజకీయాల్లో సేవలందిస్తున్న సమయంలో గోకవరం మండలం మీడియా ఎంతగానో సహకరించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గోకవరం ప్రెస్ క్లబ్ నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ యువగళం వంద రోజులు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా నరసరావుపేటలో సంఘీభావ పాదయాత్ర




మల్లారెడ్డి జిల్లా .నరసరావుపేట. మే 14. (ప్రజాపాలన ప్రతినిధి): నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' యాత్ర ఈబీనెల 15వ తేదీన 100 రోజుల మైలురాయి చేరనున్న సందర్భంగా సోమవారం నరసరావుపేట నియోజకవర్గంలో పార్టీ కార్యాలయంల నుంచి నరసరావుపేట మండలం ఇక్కుర్తి గ్రామం వరకు సంఘీభావంగా పాదయాత్ర జరుగుతుందని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు తెలిపారు.స్థానిక పార్టీ కార్యాలయంలో డా.చదలవాడ మాట్లాడుతూ....లోకేష్ పాదయాత్రకు అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని,పలు ప్రాంతాల్లో పాదయాత్రకు పోలీసులు,ప్రభుత్వం అడ్డంకులు సృష్టించినప్పటికీ వాట్నింటినీ అధిగమిస్తూ లోకేష్ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుతున్నారని తెలిపారు.నారా లోకేష్ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని టీడీపీ కార్యకర్తలు,నాయకులు నరసరావుపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే అవినీతి,అక్రమాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధపడాలని ప్రజా పోరాటానికి పోలీసులు అడ్డుపడితే పోలీసులను ఎదిరించే మొదటి వ్యక్తి తానే అవుతానని డా.చదలవాడ అరవింద బాబు కార్యకర్తలకు తెలిపారు.వైసీపీ గుండాలు ఎన్ని అడ్డంకులు సృష్టించిన,పోలీసులు ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ప్రజల కష్టాలు తెలుసుకుంటూ గుండె ధైర్యంతో ముందుకు సాగుతున్న నారా లోకేష్ ను ఆదర్శంగా తీసుకొని నరసరావుపేట అవినీతి చక్రవర్తుల ఆట కట్టిస్తామన్నారు.

# మరో ప్రేమికుడు కోసం తొలి ప్రేమికుడిని.. అంతమొందించిన ప్రియురాలు ప్రియుడు రిమాండ్...



గోకవరం ప్రజా పాలన మే 14: మరో ప్రేమికుడు కోసం తొలిప్రేమకుడిని అంతమొందించిన ప్రియురాలు సంఘటన గోకవరం మండలంలో జరిగిన విషయం పై శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డీఎస్పీ కడలి వెంకటేశ్వరరావు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గోకవరం మండలం తిరుమలాయ పాలెం గ్రామం లో గొల్ల వీధికి చెందిన ఒమ్మి నాగ శేషు. నాగు (25) అను వ్యక్తిని, రంపచోడవరం మండలం వేములకొండ పంచాయతీ చేలక వీధి గ్రామానికి చెందిన కుర్ల డేబోరా. దివ్య మరొక యువకుడు తో కలిసి బైక్ పై వచ్చి ఒమ్మి నాగ శేష్ను. నాగు ను కొట్టి , కత్తిపీటతో కోసి చంపేశారన్నారు. నాగశేషు తల్లి ఒమ్మి గంగ ను కూడా అడ్డువస్తే చంపేస్తామని బెదిరించి ఆమెను కూడా కొట్టినట్లు పిర్యాదు ఇవ్వడంతో గోకవరం పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 155/2023 U/S 302,307 r/w 34 ఐపీసీ గా కేసు నమోదు చేశారు. ఈ కేసులో కేసు సమగ్ర దర్యాప్తు తూర్పుగోదావరి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆదేశముల మేరకు, నార్త్ జోన్ డి యస్ పి ఉతర్వుల తో కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉమా మహేశ్వర రావు ముద్దాయిల ఆచూకీ పై ఎంక్వయిరీ చేసి ముద్దాయిలను గోకవరంలోని అచ్చియ్య పేటలో గుర్తించి 13వ తేదిన అరెస్ట్ చేసి విచారించగా కుర్ల దెబోరా నాగశేషు ఇరువురు గత కొంతకాలం నుండి ప్రేమించుకుంటున్నట్లు ఆ సమయం లో దెబోరా అతడికి సుమారు రెండు లక్షల నగదు, గోల్డ్ చైన్ ఇచ్చినట్లుగా చెప్పారన్నారు. ఆమె స్నేహితురాలు అన్న అయినా కర్ణం శివన్నారాయణ తో ప్రేమలో ఉన్నట్లు , ఆ సమయం లో నాగశేషు కి వివాహం అయినట్లు తెలిసి తాను ఇచ్చిన డబ్బులు ఎలాగయినా రాబట్టాలని , ఆ డబ్బులతో దెబోరా , శివన్నారాయణ ఎంజాయ్ చేయాలనీ భావించి అతడిని అడుగగా నాగ శేషు డబ్బులు, గోల్డ్ చైన్ తర్వాత ఇస్తానని చెప్పడంతో అతడిని చంపాలని ఉద్దేశ్యంతో దెబోరా కత్తిపీట , శివన్నారాయణ జామాయిల్ కర్రతీసుకొని నాగశేషు ఇంటికి వెళ్లి అతడితో మాట్లాడుతూ అతడిని ఇష్టానుసారం గా కొట్టి, కత్తి పీటతో కోసి చంపినట్లు చెప్పారన్నారు. నాగశేషు ను కొట్టే సమయం లో అతడి తల్లి అడ్డురాగా ఆమెను అడ్డువస్తే చంపేస్తామని చెప్పి కొట్టినట్లుగా చెప్పినారు. వారి ఇద్దరివద్ద నుండి ఈ నేరంచేయుటకు ఉపయోగించిన కర్ర, బండి, రెండు మొబైల్ ఫోన్లను ని స్వాధీన పరుచుకున్నారు. నిందితులను రేమండ్ నిమిత్తం కోర్టుకు పంపడం జరిగిందన్నారు . ఈ కేసులో ప్రతిభ కనబరిచిన కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్, గోకవరం పి యస్ సుబ-ఇన్స్పెక్టర్ , సిబ్బందిని యస్ పి , అడిషనల్ యస్ పి , డి యస్ పి నార్త్ జోన్ అభినందించారు.

## తెదేపా సీనియర్ నాయకుడు దొడ్డా విజయ పార్టీకి రాజీనామా...




గోకవరం ప్రజా పాలన మే 14: తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం రంపఎర్రంపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు దొడ్డా విజయ భాస్కర్ పార్టీకి రాజీనామా చేశారు. గోకవరం ప్రెస్ క్లబ్ లో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. మండల పార్టీ అధ్యక్షుని గా అత్యధిక కాలం పనిచేసిన ఆయన పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేశారు. సౌమ్యునిగా గుర్తింపు పొందిన ఆయన ప్రస్తుతం కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏళ్లుగా పార్టీలో కొనసాగుతూ వివిధ పదవులలో కొనసాగినట్లు తెలిపారు. 1996 నుండి 2010 వరకు రంపఎర్రంపాలెం గ్రామ పార్టీ అధ్యక్షునిగాను, అనంతరం రెండేళ్లు జిల్లా తెలుగు యువత కార్యనిర్వాహణ కార్యదర్శి గాను, 2013 నుండి 2022 వరకు మండల పార్టీ అధ్యక్షుడుగాను పని చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం కాకినాడ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా పనిచేస్తున్నాను అన్నారు. పార్టీలో నెలకొని ఉన్న కొన్ని పరిస్థితులు దృష్ట్యా తను ఈ రాజీనామా మన నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. ఇప్పటికే తమ రాజీనామా లేఖను జిల్లా, రాష్ట్ర కార్యాలయాలకు పంపినట్లు తెలిపారు. రాజీనామా కి దారి తీసిన కారణాలు త్వరలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరిస్తానని దొడ్డా విజయభాస్కర్ తెలిపారు.

## ఇన్నర్ రింగ్ రోడ్డే లేనప్పుడు దానిలో అక్రమాలు ఏంటి జగన్?

**టీడీపీ పశ్చిమ నియోజకవర్గ నాయకుడు ఎమ్ ఎస్ బేగ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్**



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : లేని ఇన్నర్ రింగ్ రోడ్డు మీద సీఐడీ విచారణ చేసి, అందులో అక్రమం జరిగిందనీ సంబంధం లేకుండా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నివాసం ఉంటున్న ఇంటిని కోర్టు ద్వారా అటాచ్ చేయటం దుర్మార్గపు చర్య అని టీడీపీ పశ్చిమ నియోజకవర్గ నాయకుడు ఎమ్ ఎస్ బేగ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్ విమర్శించారు. ప్రతిపక్షాలే ప్రధాన లక్ష్యంగా ప్రతి పక్షాల గొంతు నొక్కాలనీ కక్షపూరితంగా అమలు చేసిన జీవో నంబర్ 1 హైకోర్టు కొట్టేసి రెండు రోజుల్లోనే వైసీపీ ప్రభుత్వం మరో అనాలోచిత కక్ష సాధింపు చర్యకు తెగబడిందని అన్నారు. చంద్రబాబు నాయుడు అద్దె నివాసాన్ని స్వాధీనం చేసుకోవాలనే ప్రభుత్వ కుటిల రాజకీయాలను ప్రజలు హర్షించరని తెలిపారు. ఇదే సాకుతో అధికారం చేపట్టిన మొదటి రోజుల్లోనే వైసీపీ ప్రభుత్వం ఇన్నర్ రింగ్ రోడ్డులో అక్రమ కట్టడం అంటూ ప్రజా వేదిక కూల్చిందని గుర్తుచేశారు. క్విడ్ ప్రోకో, ల్యాండ్ మాఫియా, అసైన్డ్ భూములు అన్యాక్రాంతం, ఇన్సైడర్ ట్రేడింగ్ అంటూ మాజీ మంత్రి నారాయణాయ, టిడిపి సీనియర్ నేతలు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్, పయ్యావుల కేశవ్ ల మీద పెద్ద ఎత్తున ఆరోపణలు చేసి ప్రజలను నమ్మించారని, చివరకి అంతా జగన్నాటకం అని తేలిందని అన్నారు. నేడు ఈ జగన్నాటకం కూడా న్యాయస్థానాల్లో వీగిపోతుందని చెప్పారు. ప్రజలను ప్రక్కదారి పట్టించే డైవర్షన్ పాలిట్రిక్స్ లో భాగంగానే నారా చంద్రబాబు నాయుడి అద్దె నివాసాన్ని అటాచ్ చేశారని టీడీపీ నేతలు స్పష్టం చేశారు.

## తిరుమల మొదటి ఘాట్‌లో ఇద్దరు దుర్మరణం




తిరుమల: తిరుమల మొదటి ఘాట్‌లో జరిగిన ప్రమాదంలో ఇద్దరు మహిళా భక్తులు దుర్మరణం చెందారు. అనంతపురం జిల్లా లోని రాయదుర్గానికి చెందిన ఓ భక్తబృందం శ్రీవారి దర్శనం ముగించుకుని ఆదివారం మధ్యాహ్నం కారులో తిరుమల నుంచి తిరుగు ప్రయాణమైంది. 24వ మలుపువద్ద ఆంజనేయస్వామి విగ్రహాన్ని చూసినవారు దర్శించుకోవాలని వాహనాన్ని పక్కగా నిలిపారు. ఈక్రమంలో వాహనం నుంచి దిగిన రేణుకమ్మ(24) ఆంజనేయస్వామిని దర్శించుకుంటుండగా వెనుక నుంచి వచ్చిన మరో కారు ఈమెను ఢీకొని బోల్తాపడింది. ఈ ప్రమాదంలో రేణుకమ్మతోపాటు బోల్తాపడిన వాహనంలోని మెదక్‌కు చెందిన పార్వతి(72) అనే వృద్ధురాలికి తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందారు. బోల్తాపడిన వాహనంలోని 14 మంది భక్తులకు స్వల్ప గాయాలయ్యాయి. ఒకేసారి ఇద్దరు భక్తులు చనిపోవడంతో ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతదేహాలను, క్షతగాత్రులను తిరుపతికి తరలించారు. బోల్తాపడిన వాహనాన్ని పక్కకు తొలగించి, ఘాట్‌లో ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకున్నారు.


# రోబోటిక్ సర్జరీలు లాభమా..? నష్టమా..? వైద్యులు ఏమంటున్నారంటే..!

ఓపెన్ సర్జరీలను ల్యాప్రోస్కోపిక్ సర్జరీలు అధిగమించాయి. ఇవి కీ హోల్ సర్జరీలు కాబట్టి కోత, కోలుకునే సమయాలు తగ్గాయి. అయితే ల్యాప్రోస్కోపిక్ సర్జరీల్లో కూడా ఇటు వైద్యులకు, అటు రోగులకు కొన్ని ఇబ్బందులు ఉంటూనే ఉంటాయి. ఈ ఇబ్బందులను అధిగమిస్తూ రోబోటిక్ సర్జరీలు అందుబాటులోకొచ్చాయి. ల్యాప్రోస్కోపిక్ సర్జరీతో పోలిస్తే, రోబోటిక్ సర్జరీల్లో, పరికరాల మీద, చేసే సర్జరీ మీద వైద్యులకు పట్టు ఎక్కువగా ఉంటుంది.

**ల్యాప్రోస్కోపీ కంటే రోబోటిక్ మేలు**

సాధారణంగా సర్జరీల్లో పెద్ద కోతతో కూడిన ఓపెన్ సర్జరీ, లేదంటే ల్యాప్రోస్కోపిక్ సర్జరీలు ఉంటాయి. ఓపెన్ సర్జరీలో కోలుకునే సమయం ఎక్కువ. సర్జరీ తర్వాత హెర్నియా వచ్చే అవకాశాలు కూడా ఎక్కువే! అలాగే సర్జరీ తర్వాత కొన్ని నెలల పాటు పొట్ట మీద బరువు పడకుండా చూసుకోవాలి. ఈ ఇబ్బందులన్నీ తగ్గించుకోవడం కోసం ల్యాప్రోస్కోపిక్ సర్జరీ అందుబాటులోకి వచ్చింది. అయితే వీటిలో బేసిక్ (అపెండిక్స్, గాల్‌బ్లాడర్, చిన్నపాటి హెర్నియా) అడ్వాన్స్‌డ్ (లివర్, పాంక్రియాస్, స్టమక్ కేన్సర్లు, కాంప్లెక్స్ హెర్నియా, రికరెంట్ హెర్నియా) అనే రెండు రకాల సర్జరీలుంటాయి. అయితే అడ్వాన్స్‌డ్ ల్యాప్రోస్కోపిక్ సర్జరీల్లో, సర్జరీ సమయంలో పేగులు అతుక్కుపోవడం, సరిపడా చోటు లేకపోవడం లాంటి సమస్యల మూలంగా, పది నుంచి 20 శాతం మందికి ఓపెన్ సర్జరీ చేయవలసి వస్తూ ఉంటుంది. సర్జరీ చేసే వైద్యులకు సహకరించడం కోసం ఇద్దరు ముగ్గురు సుశిక్షితులైన వైద్యులు కూడా అవసరం అవుతారు. వీళ్లలో ఎవరు ఏ చిన్న పొరపాటు చేసినా రోగిని నష్టం జరుగుతుంది. ల్యాప్రోస్కోపీలో హా డెఫినిషన్ కెమెరా మాత్రమే ఉంటుంది. కానీ రోబోటిక్ సర్జరీ ఇందుకు పూర్తి భిన్నం. నాలుగు రంధ్రాలతో: అదెంత క్లిష్టమైన సర్జరీ అయినా రోబోటిక్ సర్జరీలో కేవలం నాలుగు రంధ్రాలే వేయడం జరుగుతుంది. అన్నీ వైద్యుడి నియంత్రణలో: పరికరాలతో పాటు, కెమెరా సర్జరీ చేసే వైద్యుడి నియంత్రణలోనే ఉంటుంది. కాబట్టి ఏ ప్రదేశాన్ని వైద్యుడు స్పష్టంగా చూడాలనుకుంటే దాన్నే చూడగలుగుతారు.

**అంతర్గత స్రావాలు:** ల్యాప్రోస్కోపీలో అంతర్గత అవయవాలను పక్కకు జరిపే సమయంలో లేదా ఒకే భంగిమలో పట్టుకునే సమయంలో ఆ పనికి ఉద్దేశించిన వ్యక్తుల వల్ల పొరపాట్లు



జరిగి అంతర్గత రక్తస్రావం అయ్యే అవకాశాలుంటాయి. రోబోటిక్ సర్జరీలో ఇలాంటి పనుల కోసం రోబోటిక్ ఆర్మ్‌ను ఉంచి, లాక్ చేయడం జరుగుతుంది. కాబట్టి అది ఒకే భంగిమలో గంటల తరబడి ఉండిపోతుంది. కాబట్టి పొరపాట్లకు ఆస్కారం ఉండదు.

**త్రీడి విజన్:** రోబోటిక్ సర్జరీలో త్రీడి విజన్ ఉంటుంది. కాబట్టి అంతర్గత అవయవాలన్నిటినీ స్పష్టంగా చూసే వెసులుబాటు వైద్యులకు ఉంటుంది.

**కెమెరా:** రోబోటిక్ సర్జరీలో ఉపయోగించే కెమెరాను 16 రెట్లు అదనంగా మాగ్నిఫై చేసి చూడగలిగే వీలుంటుంది. కాబట్టి చిన్న చిన్న రక్తస్రావాలను కూడా వైద్యులు కనిపెట్టగలిగే వీలుంటుంది.

కడుపులో చికిత్సలకు...

ప్రారంభంలో రోబోటిక్ సర్జరీలను ప్రాస్టేట్, యూరాలజీ మొదలైన కేన్సర్లకే పరిమితం చేశారు. కానీ ప్రస్తుతం గ్యాస్ట్రోఎంటరాలజీకి సంబంధించిన (స్టమక్, పేగులు, కాలేయం, పాంక్రియాస్) అన్ని కేన్సర్లకు రోబోటిక్ సర్జరీలను అనుసరించడంతో పాటు అన్ని రకాల హెర్నియాలకు, బేరియాట్రిక్ మెటబాలిక్ సర్జరీలను కూడా ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారు.

**హెర్నియా:** మునుపు హెర్నియాకు ల్యాప్రోస్కోపిక్ సర్జరీలో భాగంగా రెండు రకాల టెక్నిక్స్‌తో మెష్ వేసేవాళ్లు. పైగా ఆ మెష్ ఖరీదు ఎక్కువగా ఉంటుంది. సర్జరీ తర్వాత వారం నుంచి పది రోజుల వరకూ నొప్పి ఎక్కువగా ఉంటుంది. ఎంత కీ హోల్ సర్జరీ అయినప్పటికీ ఉపయోగించే మెష్, పిన్స్ వల్ల నొప్పి ఉంటుంది. అయితే నొప్పికి కారణమయ్యే పిన్స్‌కు బదులుగా ఓపెన్ సర్జరీలో మాదిరిగా కుట్లు వేయగలిగితే నొప్పి అదుపులోకి వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి రోబోటిక్ సర్జరీలో కుట్ల విధానాన్నే అనుసరిస్తున్నారు. పైగా మూడు రంధ్రాలతోనే సర్జరీ ముగిసిపోతుంది. కాబట్టి సర్జరీ పూర్తయిన మరుసటి రోజే ఆస్పత్రి నుంచి ఇంటికి వెళ్లిపోవచ్చు. తర్వాత వారంలోగా సాధారణ జీవితాన్ని గడపవచ్చు.

**కడుపులోని కేన్సర్లు:** పాంక్రియాస్, కాలేయం, అన్నవాహిక, చిన్న పేగు, పెద్ద పేగు, గర్భసంచి, ఈ అవయవాలకు సోకిన కేన్సర్లు క్లిష్టంగా ఉంటాయి. కాబట్టి సాధారణంగా ఓపెన్ సర్జరీలు, లేదా ల్యాప్రోస్కోపిక్ అసిస్టెడ్ సర్జరీలనే ఎంచుకుంటూ ఉంటారు. 40% సందర్భాల్లో ల్యాప్రోస్కోపిక్ కాస్తా ఓపెన్ సర్జరీగా మారిపోతూ ఉంటుంది. అయితే రోబోటిక్స్‌తో ఈ సమస్య పది శాతానికి తగ్గిపోయింది. పాంక్రియాస్‌లో రాళ్లు, గడ్డలను కూడా ఈ సర్జరీతో తొలగించవచ్చు.

**బేరియాట్రిక్ మెటబాలిక్ సర్జరీ**


ఈ సర్జరీతో బరువు తగ్గడంతో పాటు, బరువుతో ముడిపడి ఉన్న ఆరోగ్య సమస్యలన్నీ అదుపులోకి వస్తాయి. అధిక రక్తపోటు, మధుమేహం, నిద్ర లేమి, మోకాళ్లు, వెన్ను నొప్పులు, పిసిఒడి, ఇన్‌ఫెర్టిలిటీ లాంటి సమస్యలన్నీ తగ్గుతాయి. కాబట్టి ఈ సర్జరీని బేరియాట్రిక్ అనకుండా మెటబాలిక్ బేరియాట్రిక్ సర్జరీ అంటున్నారు. స్లీవ్ గ్యాస్ట్రెక్టమీ (స్టమక్ సైజు తగ్గించడం), రెండు మూడు రకాల బైపాస్ ఆపరేషన్లను బేరియాట్రిక్ సర్జరీల్లో అనుసరిస్తారు. అయితే ల్యాప్రోస్కోపీ విధానంలో చేసే బేరియాట్రిక్ సర్జరీలో భాగంగా పేగును బైపాస్ చేసే పద్ధతిలోనే సమస్యలు ఏర్పడుతూ ఉంటాయి. బైపాస్ చేసి పేగును అతికించేటప్పుడు, కొన్ని చోట్ల పేగు కణజాలం మందంగా ఉండి పిన్నులతో ఆ భాగం సరిగ్గా అతుక్కోక పోవచ్చు. దాంతో సర్జరీ తదనంతరం లీక్స్ ఏర్పడి ఇతరత్రా సమస్యలు తలెత్తవచ్చు. రోబోటిక్ సర్జరీలో త్రీడీ విజన్ ఉండడం వల్ల, కణజాలం మందాన్ని అంచనా వేస్తూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టేప్లర్ల సహాయంతో, సరిపడా ఒత్తిడితో స్టేప్లర్లను బిగుస్తూ, పేగును స్టమక్‌కు అతికించడం జరుగుతుంది. కాబట్టి లీక్‌లకు ఆస్కారం ఉండదు. అలాగే బరువు ఎక్కువగా ఉండేవాళ్ల పొట్టలో కొవ్వు కూడా ఎక్కువగా ఉంటుంది. అలాంటప్పుడు ల్యాప్రోస్కోపీ కెమెరాతో పొట్టలోని అన్ని ప్రదేశాలకు చేరుకోగలిగే వీలుండదు. రోబోటిక్‌లో ఎంత లోతుకైనా, ఎంత మూలకైనా చేరుకోగలిగే వీలుంటుంది.

**కేన్సర్ చికిత్స:** సాధారణంగా ఓపెన్ సర్జరీ ద్వారా కేన్సర్ సోకిన భాగాన్ని తొలగిస్తే, ఆ గాయం పూర్తిగా మానేవరకూ రేడియేషన్, కీమో చికిత్సలు తీసుకునే వీలుండదు. బదులుగా రోబోటిక్ సర్జరీని ఎంచుకునే కోతలు ఉండవు, సర్జరీ తర్వాత 15 రోజుల నుంచే కీమో, రేడియేషన్ మొదలుపెట్టవచ్చు. కాబట్టి సర్జరీ తదనంతర కేన్సర్ చికిత్సలను త్వరగా మొదలుపెట్టి కేన్సర్‌ను అదుపులోకి తెచ్చుకోవడం కోసం రోబోటిక్ సర్జరీలను ఎంచుకోవచ్చు.

## మామూలు సమస్యలే అని తీసిపారేయకండి..

# ఈ లక్షణాలు క్యాన్సర్ కావచ్చు..

మనలో ఎవరూ వైద్యుల దగ్గరకు వెళ్లడానికి ఇష్టపడరు, అయినా, మన శరీరానికి అంతా బాగానే ఉందని నిర్ధారించుకోవడానికి కనీసం సంవత్సరానికి ఒకసారి చెక్ అప్ చేయడం చాలా అవసరం. శరీరంలో మనకు తెలియకుండా జరిగే మార్పులను తెలుసుకోవడమే కాదు ముందు జాగ్రత్త చర్యలు తీసుకునే వీలుంటుంది. అలాగే వైద్యులు చెప్పిన విషయాలను కూడా పాటించాలి.



1. నొప్పులు, పుండ్లు

చాలా సార్లు, చాలా మంది నొప్పులు, పుండ్లు తగ్గని వాటిని గమనించవచ్చు కానీ పెద్దగా పట్టించుకోరు. ఇది నోటి ప్రాణాంతక క్యాన్సర్ కావచ్చు. అది నోటి క్యాన్సర్ పెరుగుదల అని ఊహిస్తే, ఆ సమయంలో, గాయాలు సులభంగా కోలుకోవు. మద్యం, ధూమపానం చేసే వారిలో ఈ లక్షణాలు బయటపడితే కనక పరిస్థితులు భయంకరంగా ఉంటాయి.

2. బరువు తగ్గడం

చాలా క్యాన్సర్లు ఆహారంలో, జీవన శైలిలో మార్పులు చేయకుండానే బరువును కోల్పోయేలా చేస్తాయి. ఇది కండర ద్రవ్యరాశి, కొవ్వు ద్రవ్య రాశి రెండింటినీ కలిగి ఉంటుంది. ఈ లక్షణాలు ఊపిరితిత్తులు, ప్యాంక్రియాస్ లేదా కడుపులో క్యాన్సర్ లక్షణాలు కావచ్చు.

3. అలసటగా అనిపించడం, శక్తి తక్కువగా ఉండటం..

ఎలాంటి అలసట లేకుండా పూర్తి చేసే సాధారణ పనులకు కూడా అలసిపోయినట్లు అనిపించినప్పుడు. ఈ కారణం లేని అలసట కొన్ని రకాల క్యాన్సర్‌లకు సూచన కావచ్చు. ఇది క్యాన్సర్ కాదా అని తెలుసుకోవడానికి సమగ్ర పరీక్షలు చేయించుకోవలసి ఉంటుంది.

4. మూత్రాశయం, ప్రేగు మార్పులు

పెద్దప్రేగు లేదా మల క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయితే అది నీటి విరేచనాలలో ఇబ్బందిని కలిగిస్తుంది. ఇది ప్రోస్టేట్ లేదా మూత్రాశయం ప్రాణాంతక క్యాన్సర్ పెరుగుదల కావచ్చు. మూత్ర విసర్జన చేసేటప్పుడు నొప్పితో పాటు రక్తం కనిపించే అవకాశం కూడా ఉంది.

5. మింగడంలో ఇబ్బందులు

మెడ, తల వ్యాధులు ఉదాహరణకు, రోగులు ఆహారం, పానీయాలను మింగడం కష్టంగా ఉంటుంది. గుండెల్లో మంట కడుపు వ్యాధి, స్వరపేటిక క్యాన్సర్ ప్రాణాంతక పెరుగుదల కూడా కావచ్చు. ఇలాంటి సంకేతాలు ఏవి కనిపించినా సరే వాటిని అధిగమించాలంటే వైద్య సహాయం చాలా అవసరం. అయితే చికిత్స అవసరమే కానీ మనిషి ప్రశాంతంగా ఉండే విధంగా జీవనశైలిలో మార్పులు చేసుకోవాలి.

# మనసు ప్రశాంతంగా ఉండాలంటే ఇలా చేయండి

ఒత్తిడి తొలగి, మనసు ప్రశాంతంగా ఉండే మార్గాలను అనుసరిస్తే, ఒత్తిడికి సంబంధించిన రుగ్మతలు దరి చేరకుండా ఉంటాయి. అందుకోసం...



డీప్ బ్రీతింగ్: దీర్ఘ శ్వాసతో నాడీ వ్యవస్థ నెమ్మదించి, ఒత్తిడి తొలుగుతుంది. దీర్ఘ శ్వాసతో ఆక్సిజన్ శరీరంలోకి, మెదడుకు చేరుకుని, స్వాంతన పొందుతాం!

ధ్యానం: ధ్యానంతో మన ధ్యాస ఇతర అంశాల మీదకు వెళ్లకుండా ఉంటుంది. దాంతో మనసు, శరీరం నెమ్మదిస్తాయి. కార్టిసాల్, అడ్రెనలిన్ అనే స్ట్రెస్ హార్మోన్ల ఉత్పత్తి తగ్గి, మానసిక ప్రశాంతత దక్కుతుంది.

వ్యాయామం: వ్యాయామంతో శరీరం చురుగ్గా మారడంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా మెరుగవుతుంది. వ్యాయామంతో ఎండార్ఫిన్లు అనే ఫీల్‌గుడ్ హార్మోన్లు విడుదలవుతాయి. అలాగే ఒత్తిడికి సంబంధించిన కార్టిసాల్ హార్మోన్ ఉత్పత్తి తగ్గుతుంది.

నిద్ర: ఒత్తిడి పెరగకుండా ఉండాలంటే కంటి నిండా నిద్రపోవడం కూడా అవసరమే! నిద్ర లోపిస్తే శరీరంలో స్ట్రెస్ హార్మోన్ల ఉత్పత్తి పెరుగుతుంది. ఆందోళన, చీకాకు పెరుగుతాయి. నిద్రలేమితో స్పష్టమైన ఆలోచన కొరవడుతుంది. నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం కూడా సన్నగిల్లుతుంది.

సంగీతం: ఒత్తిడిని తొలగించడానికి సంగీతం తోడ్పడుతుంది. ఆందోళన స్థాయిలను తగ్గించి, గుండె వేగాన్ని అదుపులోకి తెచ్చే సామర్థ్యం సంగీతానికి ఉంది. కాబట్టి నచ్చిన సంగీతాన్ని వింటూ ఉండాలి.

డిజిటల్ డిటాక్సిఫికేషన్: స్మార్ట్ ఫోన్లు, కంప్యూటర్లు, టివిలకు రోజులో కొంత సమయం పాటు దూరంగా ఉండాలి.

నచ్చిన పనులు: రోజులో కొంత సమయాన్ని మన కోసం, మనకు నచ్చిన పనులు చేయడం కోసం కేటాయించాలి. మొక్కలు నాటడం, అభిరుచులకు పదును పెట్టడం లాంటివి చేయాలి.

దురలవాట్లు: ఒత్తిడి నుంచి తప్పించుకోవడం కోసం మద్యపానం, ధూమపానం లాంటివి అలవాటు చేసుకోకూడదు. అవి తాత్కాలిక ఉపశమనాన్ని అందించినా, దీర్ఘకాలంలో వ్యసనాలుగా మారి జీవితాన్ని దుర్భరం చేస్తాయి.

# గుండె సమస్యలు ఉన్నవారు ఈ గింజలు తింటే..!

తోటకూర గింజలను ప్రపంచంలోని కొన్ని ప్రాంతాల్లో ప్రధాన ఆహారంగా తీసుకుంటూ ఉంటారు. వీటిలో ఫైబర్, ప్రొటీన్, మాంగనీసు, మెగ్నీషియం లాంటి ఎన్నో కీలకమైన పోషకాలున్నాయి కాబట్టే ఈ ప్రాచీన గింజలను మన దేశంలో రామ్‌దానా (గ్రెయిన్ ఆఫ్ గాడ్) అనీ, రాజ్‌గిరా (గ్రెయిన్ ఆఫ్ కింగ్స్) అనీ పిలుస్తూ ఉంటారు. ఈ అద్భుతమైన గింజల్లోని పోషకాల గురించి తెలుసుకుందాం!


గుండెకు మేలు: వీటిలోని ఫైటోస్టెరాల్స్ మూలంగా అమరాంథ్ గింజలు కొలెస్ట్రాల్‌ను తగ్గించే గుణాలను కలిగి ఉంటాయి. కాబట్టి కార్డియో వ్యాస్క్యులర్ వ్యాధులున్న వాళ్లు వీటిని తప్పక తినాలి.

ఇన్‌ఫ్లమేషన్: ఈ గింజలు జీర్ణమయ్యే క్రమంలో విడుదలయ్యే పెప్టైడ్స్‌తో శరీరం యాంటీ ఇన్‌ఫ్లమేటరీ ప్రభావానికి లోనవుతుంది. అలాగే ఈ గింజల్లోని బయో యాక్టివ్ పెప్టైడ్ అయిన లునాసిన్ కేన్సర్ నుంచి రక్షణ కల్పిస్తుంది.

ప్రొటీన్: వృక్షాధార మాంసకృత్తుల మీద ఆధారపడిన వాళ్లకు అమరాంథ్ చక్కని ప్రొటీన్ ప్రత్యామ్నాయం. 100 గ్రాముల గింజల్లో 13.27 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది. పైగా దీన్లో సెపోనిన్ పరిమాణం తక్కువ కాబట్టి ఈ గింజలను నానబెట్టి వండుకోవలసిన అవసరం లేదు. పైగా పేగుల ఆరోగ్యానికి కూడా ఈ గింజలు మేలు చేస్తాయి.

ఫైబర్: ఈ గింజలు పేగుల మీద ప్రిబయోటిక్ ప్రభావాన్ని కనబరుస్తాయి. ఫలితంగా పేగుల ఆరోగ్యానికి తోడ్పడే షార్ట్ చెయిన్ ఫ్యాటీ యాసిడ్ల సింథసిస్ పెరుగుతుంది.

మైక్రో న్యూట్రియంట్లు: క్యాల్షియం, ఫాస్ఫరస్, మెగ్నీషియం, ఐరన్, మాంగనీస్, జింక్, కాపర్ లాంటి ఖనిజ లవణాలు కూడా ఈ విత్తనాల్లో పుష్కలంగా ఉంటాయి. విటమిన్ బి6, ఫోలేట్ లాంటి విటమిన్లకూ వీటిలో



కొదవ ఉండదు.

వంటకాలు ఇలా: ఈ గింజల పిండితో రోటీలు చేసుకోవచ్చు. దోసెలు పోసుకోవచ్చు. సిరీల్‌గా తినవచ్చు. కట్‌లెట్స్, పోరిడ్జ్ చేసుకోవచ్చు. పిజ్జా బేస్‌గా కూడా వాడుకోవచ్చు.

# నిమ్మకాయతో ఇన్ని ప్రయోజనాలు ఉన్నాయా?



ఏ కాలంలోనైనా నిమ్మరసం తాగితే కాస్త చురుకు, ఒంటిలో తాజాదనం వస్తుంది. అయితే చర్మం ఆరోగ్యం కోసం నిమ్మతో స్నేహం చేయాల్సిందే. వేటికోసమో తిరగకుండా.. వంటగదిలో ఉండే నిమ్మతో ఎలాంటి సైడ్ ఎఫెక్టులు లేకుండా ఆరోగ్యంగా ఉండవచ్చు ఇలా..నిమ్మరసం లేదా నిమ్మకాయను సగానికి కోసి ముఖంపై మసాజ్ చేసినట్లు రుద్దితే కాస్త మంటగా అనిపిస్తుంది. చిన్నటి నల్లని వలయాలు మటుమాయం అవుతాయి. ఇందులో విటమిన్ –సి పుష్కలం. పైగా కొల్లాజిన్ ఉత్పత్తికి తోడ్పడుతుంది కాబట్టి చర్మం పాడవ్వకుండా ఉంటుంది. ఒక బౌల్‌లో టేబుల్ స్పూన్ నిమ్మరసం, అంతే సమపాళ్లలో తేనె కలపాలి. ఆ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి ఇరవై నిముషాలు ఆగిన తర్వాత ఫేస్‌వాష్ చేసుకోవాలి. ఎంతో ఫ్రెష్‌గా అనిపిస్తుంది. ఒక చిన్న అలొవెరా ఆకులోని జెల్ తీసుకుని దానికి నిమ్మరసం కలిపి ముఖంమీద ఉండే నల్లటి వలయాల దగ్గర పట్టిస్తే మంచి ఫలితం ఉంటుంది. ఒక బౌల్‌లో టేబుల్ స్పూన్ నిమ్మరసంలోకి కొద్దిగా పసుపు వేయాలి. ఆ పేస్ట్‌ను ముఖానికి లేదా నొప్పులు ఉండే చోటు పట్టిస్తే నొప్పులు తగ్గిపోతాయి. కోడిగుడ్డు తెల్లసొన, నిమ్మరసం కలిపి ఆ మిశ్రమాన్ని పట్టిస్తే చర్మం తాజాగా ఉంటుంది. నిమ్మరసంలో బేకింగ్ సోడా కొద్దిగా వేసి ఆ మిశ్రమాన్ని పట్టిస్తే అది అద్భుతమైన డియోడ్రెంట్‌లా పని చేస్తుంది. వేటినీ మిక్స్ చేయకుండా కేవలం నిమ్మరసాన్ని ముఖానికి పట్టించుకుంటే చాలు.. పలురకాల చర్మ సమస్యలన్నీ తొలగిపోతాయి. చర్మానికే కాదు జుట్టు సంరక్షణకూ నిమ్మ పాత్ర ఎనలేనిది. నిమ్మతొక్కను ఎండబెట్టి దాన్ని పొడిగా చేసుకోవాలి. రెండు టేబుల్ స్పూన్ల నిమ్మతొక్క పొడిలోకి రెండు టేబుల్ స్పూన్ల రోజ్ వాటర్ వేసి పేస్ట్‌కు సరిపడినట్లు రోజ్‌వాటర్ పోసి మిశ్రమాన్ని కలపాలి. ఈ పేస్ట్‌ను ముఖానికి పట్టించి ఇరవై నిముషాల తర్వాత కడిగేస్తే.. వలయాలు, నొప్పులు తగ్గిపోతాయి. చర్మం మిలమిలలాడి యంగ్ లుక్ వస్తుంది.



## పవన్ “ఓజి” షూట్ పై లేటెస్ట్ అప్డేట్.!




ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్న పవర్ ఫుల్ యాక్షన్ డ్రామా “ఓజి” కూడా ఒకటి. చాలా కాలం తర్వాత పవన్ పొటెన్షియల్ కి తగ్గ పర్ఫెక్ట్ సినిమాగా భారీ యాక్షన్ హంగులతో అయితే తెరకెక్కుతున్న ఈ చిత్రం రీసెంట్ గానే ముంబై, పూణే లలో అయితే సాలిడ్ యాక్షన్ సీన్స్ సహా ఓ సాంగ్ ని అయితే కంప్లీట్ చేసుకుంది. ఇక ఇప్పుడు పవన్ బ్రేక్ లో ఉండి పొలిటికల్ పనుల్లో బిజీగా ఉండగా ఇక నెక్స్ట్ షెడ్యూల్ పై అయితే ఇప్పుడు క్లారిటీ తెలుస్తుంది. ఈ అప్డేట్ ప్రకారం అయితే ఓజి నెక్స్ట్ షెడ్యూల్ హైదరాబాద్ లో ఈ మే 17 నుంచే స్టార్ట్ కానుండగా కొన్ని రోజులు పాటు సాగనున్న ఈ షూట్ లో మరిన్ని కీలక సన్నివేశాలు మేకర్స్ తెరకెక్కించనున్నారట. ఇక ఈ చిత్రంలో ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్ గా నటిస్తుండగా డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు.

## టాక్..పర్ఫెక్ట్ డైరెక్టర్ తో మాస్ మహారాజ్.?



ప్రస్తుతం మాస్ మహారాజ రవితేజ హీరోగా దర్శకుడు మహేష్ తో “టైగర్ నాగేశ్వరరావు” అనే భారీ పాన్ ఇండియా సినిమా చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. ఇక ఈ సినిమాతో పాటుగా మరిన్ని చిత్రాలు అయితే రవితేజ హీరోగా ఒకొకటి ఫిక్స్ చేస్తున్నట్టుగా తెలుస్తుంది. మరి తన లైనప్ లో ఇప్పుడు ఓ ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ లాక్ కానున్నట్టుగా తెలుస్తుంది. మరి ఈ సినిమా మరెవరితో కూడా కాదు తన మొదటి సినిమాతోనే సాలిడ్ కామెడీ ఎంటర్టైనర్ ని ఇచ్చిన దర్శకుడు అనుదీప్ కేవీ తో అన్నట్టు తెలుస్తుంది. మరి కాంబోలో సినిమా పడితే మాస్ మహారాజ్ వింటేజ్ కామెడీ టైమింగ్ కి అనుదీప్ కామెడీ టైమింగ్ కి పర్ఫెక్ట్ గా సింక్ అయ్యిందంటే ఓ రేంజ్ లో ఫన్ రైడ్ ఉంటుంది అని చెప్పొచ్చు. మరి ఈ పర్ఫెక్ట్ కాంబినేషన్ లో సినిమా ఉందో లేదో కాలమే నిర్ణయించాలి.

# డబుల్ ఇస్మార్ట్.. హిట్ కాంబినేషన్ రిపీట్!

ఆ మధ్య వరుస పరాజయాలతో ఇబ్బందులు పడిన టాలీవుడ్ డైనమిక్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్.. దాదాపుగా అదే పరిస్థితిని ఎదుర్కొన్న ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేనిని ఒకేసారి హిట్ ట్రాక్ ఎక్కించిన చిత్రం ‘ఇస్మార్ట్ శంకర్’. ఏమాత్రం అంచనాలు లేకుండానే వచ్చిన ఈ మాస్ ఎంటర్టైనర్ మూవీ భారీ కలెక్షన్లతో అద్భుతమైన విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ‘ఇస్మార్ట్ శంకర్’ హిట్ తర్వాత దీనికి సీక్వెల్గా ‘డబుల్ ఇస్మార్ట్’ మూవీని చేస్తామని అప్పట్లోనే దర్శకుడు పూరీ జగన్నాథ్ వెల్లడించాడు. కానీ ఎవరికి వాళ్లు తమ తమ ప్రాజెక్టులతో బిజీగా ఉండడంతో ఈ ప్రాజెక్ట పట్టాలెక్కలేదు. ఇలాంటి పరిస్థితుల్లో రెండు రోజుల క్రితమే ఉస్తాద్ రామ్ – పూరీ జగన్నాథ్ కాంబోలో మరో




సినిమా రాబోతుందని అధికారిక ప్రకటన వెలువడింది. ముందుగా ప్రకటించిన ప్రకారమే పూరీ జగన్నాథ్ – రామ్ పోతినేని కలిసి చేస్తోన్న మరో సినిమాకు సంబంధించిన అఫీషియల్ అనౌన్స్మెంట్ తాజాగా వెలువడింది. వీళ్లిద్దరి డ్రీమ్ ప్రాజెక్టు ‘డబుల్ ఇస్మార్ట్’ను చేస్తున్నారు. రామ్ పుట్టినరోజు (మే 15) సందర్భంగా ఈ మూవీకి సంబంధించిన టైటిల్ పోస్టర్ను విడుదల చేశారు. ఇందులో శివలింగం త్రిశూలం మాత్రమే చూపించారు. నక్సెసఫుల్ కాంబినేషన్లో రాబోతున్న ‘డబుల్ ఇస్మార్ట్’ మూవీని పాన్ ఇండియా రేంజ్లో తెలుగు తమిళం మలయాళం కన్నడం హిందీ భాషల్లో రూపొందిస్తోన్నారు. దీన్ని పూరీ కనెక్ట్స్ బ్యానర్పై పూరీ జగన్నాథ్ చార్మీ కౌర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అంతేకాదు ఇంకా షూటింగ్ మొదలు కాని ఈ సినిమాను వచ్చే ఏడాది మార్చి 8వ తేదీన రిలీజ్ చేస్తామని ప్రకటించారు.

ఇదిలా ఉండగా.. ఉస్తాద్ రామ్ పోతినేని హీరోగా పూరీ జగన్నాథ్ తెరకెక్కించే ఈ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ దాదాపుగా పూర్తైనట్లు తెలిసింది. మిగిలిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ను కూడా పూర్తి చేసుకుని ఈ సినిమాను ఈ ఏడాది జూలైలో లేదా ఆగస్టులో ప్రారంభిస్తారని అంటున్నారు. ఇక ఇందులో నటించే నటీనటులు టెక్నీషియన్ల వివరాలను త్వరలోనే ప్రకటిస్తారని చిత్ర యూనిట్ సభ్యులు తెలిపారు.


# హృతిక్ ఇలా అడగడం మొదటిసారి..!

ఎంత పెద్ద స్టార్ హీరో అయినా సరే తన పాత్ర ప్రేక్షకులకు నచ్చిందా లేదా అన్నది తెలుసుకోవాలని అనుకోవడం కామనే. బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. లాస్ట్ ఇయర్ విక్రం వేద సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన హృతిక్ ఆ సినిమాలో తన పాత్ర లో మెప్పించాడు. తమిళంలో సూపర్ హిట్టైన విక్రం వేద సినిమాను హిందీలో అదే రేంజ్ లో రీమేక్ చేశారు. హృతిక్ రోషన్ సైఫ్ అలీ ఖాన్ నటించిన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర కూడా మంచి వసూళ్లను రాబట్టింది. ఇక ఈ సినిమా ఎప్పుడెప్పుడు ఓటీటీలోకి వస్తుందా అని ఆడియన్స్ ఎదురుచూశారు. లేటెస్ట్ గా విక్రం వేద ఓటీటీలో రిలీజైంది. జియో సినిమా లో హిందీ విక్రం వేద స్ట్రీమింగ్ అవుతుంది. ఈ సినిమా హిందీ రిలీజ్ టైం లో హృతి డైరెక్ట్ గా ఆడియన్స్ రివ్యూ అడిగాడు. ఈ సినిమా కోసం మీరు ఎంతగానో ఎదురు చూశారని తెలుసు.. ఈ సినిమాలో తాను కొత్తగా ప్రయత్నించాను.. అది తనకు కాస్త ఇబ్బంది కలిగించింది. ఇది మిమ్మల్ని ఆకట్టుకుందా లేదా.. ఓటీటీ లో సినిమా చూసిన వాళ్లు తన పాత్రపై అభిప్రాయాన్ని పంచుకోండి అంటూ హృతిక్ తన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. విక్రం వేద సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ హిందీ ఆడియన్స్ కు సర్ ప్రైజ్ చేసింది. ఇక ప్రస్తుతం హృతిక్ రోషన్ సిద్ధార్థ్ ఆనంద్ డైరెక్షన్ లో ఫైటర్ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాతో మరోసారి తన స్టైల్ ఆఫ్ యాక్షన్ చూపించనున్నాడు. క్రిష్ సినిమాల సీక్వెన్స్ తో సత్తా చాటిన హృతిక్ రోషన్ త్వరలో క్రిష్ సీక్వెల్ ని మొదలు పెడతారని తెలుస్తుంది. వార్ 2తో కూడా హృతిక్ ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేయనున్నాడు. హిందీ బాక్సాఫీస్ పై హృతిక్ తన స్టామినా చూపిస్తున్నారు.



రాబోయే సినిమాలతో మరోసారి తన మార్క్ సెట్ చేయాలని చూస్తున్నారు. వార్ 2లో మన యంగ్ టైగర్ ఎన్.టి.ఆర్ కూడా నటిస్తున్న విషయం తెలిసిందే.

# ప్రభాస్ పై నమ్మకం.. రూ.2100 కోట్లు?



బాహుబలి తర్వాత నుంచి యంగ్ రెబెల్ స్టార్ ప్రభాస్ వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నాడు. ఇలా ఇప్పటికే పలు చిత్రాలతో ప్రేక్షకులను అలరించిన అతడు.. ఇప్పుడు మరికొన్ని ప్రాజెక్టులను లైన్లో పెట్టుకుని వాటిని ఒక్కొక్కటిగా చేసుకుంటూ వస్తున్నాడు. వీటన్నిటికీ కలిపి ప్రభాస్ కొన్ని కోట్ల బిజినెస్ చేయబోతున్నాడని ట్రేడ్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ అతి కొద్ది రోజుల్లోనే ‘ఆదిపురుష్’ అనే చారిత్రక సినిమాతో రాబోతున్నాడు. రామాయణం నేపథ్యంతో తెరకెక్కిన ఈ సినిమాపై అంచనాలు తారస్థాయిలో ఉన్నాయి. అందుకు అనుగుణంగానే ఈ సినిమాకు ఏకంగా థియేట్రికల్ రైట్స్ ద్వారానే రూ. 350 కోట్లకు పైగా బిజినెస్ జరిగినట్లు ట్రేడ్ వర్గాలు తెలిపాయి. ‘ఆదిపురుష్’ మూవీ తర్వాత యంగ్ రెబెల్ స్టార్ ప్రభాస్ ‘సలార్’ అనే సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే. ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న ఈ సినిమా కూడా ఎన్నో అంచనాలతో రాబోతుంది. దీంతో దీనికి ముందుగానే డిమాండ్ భారీ స్థాయిలో ఏర్పడింది. ఇక ఈ చిత్రం ఏకంగా రూ. 600 – 700 కోట్లు మేర బిజినెస్ చేసిందని ట్రేడ్ వర్గాల సమాచారం. ఇక తెలుగు సినీ చరిత్రలోనే అత్యధిక బడ్జెట్ తో తెరకెక్కుతోన్న చిత్రమే ‘ప్రాజెక్టుకే’. మహానటి డైరెక్టర్ నాగ్ అశ్విన్ రూపొందిస్తున్న ఈ సినిమా పాన్ వరల్డ్ రేంజ్ లో రాబోతుంది. ఇక ఈ సినిమాకు ఏకంగా రూ. 800 కోట్లు బిజినెస్ జరగబోతున్నట్లు ట్రేడ్ వర్గాలు ముందుగానే అంచనా వేస్తున్నాయి. వీటితో పాటు ప్రభాస్.. మారుతి దర్శకత్వంలో మరో సినిమాను కూడా చేస్తున్నాడు. హర్రర్ కామెడీ జోనర్ లో రాబోతున్న ఈ సినిమాకు మాత్రం రూ. 250 కోట్లు బిజినెస్ జరగబోతున్నట్లు అంచనా వేస్తున్నారు. ఇలా ఈ సినిమాలన్నీ కలిపి ప్రభాస్ భుజంపై రూ. 2000 – 2100 కోట్లు మేర బిజినెస్ భారం పడుతుందని సమాచారం. అయితే ఆయా సినిమాలు విడుదల అయ్యే సరికి ఈ బిజినెస్ విలువు పెరిగే ఛాన్స్ ఉంది. తగ్గిపోయే అవకాశం కూడా ఉందని చెప్పుకోవచ్చు.

# డే 9 “కేరళ స్టోరీ” సెన్సేషనల్ వసూళ్లు.!




రీసెంట్ గా ఇండియన్ సినిమా దగ్గర పలు కాంట్రవర్సీ ల మధ్య రిలీజ్ కి వచ్చిన లేటెస్ట్ చిత్రం “కేరళ స్టోరీ”. కొన్ని నిజ జీవిత సంఘటనల ఆధారంగా తెరకెక్కించిన ఈ చిత్రంలో అదా శర్మ, సిద్ధి ఇద్నాని తదితరులు కీలక పాత్రల్లో నటించారు. మరి ఈ సినిమా అయితే మొదటి రోజు సాలిడ్ ఓపెనింగ్స్ ని అందుకోగా ఇప్పుడు అయితే మొత్తం 9 రోజుల రన్ ని ఈ చిత్రం కంప్లీట్ చేసుకుంది. అయితే ఈ చిత్రం 9వ రోజు మాత్రం భారీ జంప్ తీసుకుందని చెప్పాలి. మొదటి రోజు 8 కోట్ల మేర వసూళ్లు రాబట్టగా 9వ రోజుకి ఏకంగా 19 కోట్లకి పైగా మేర గ్రాస్ ని అందుకున్నట్టుగా తెలుస్తుంది. దీనితో ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర ఏ లెవెల్లో పెర్ఫామ్ చేస్తుందో అర్థం చేసుకోవచ్చు. దీనితో ఈ సినిమా మొత్తం 9 రోజుల్లో 112 కోట్లకి పైగా రాబట్టింది. ఇక ఈ చిత్రాన్ని సుదీప్తో సేన్ దర్శకత్వం వహించగా విపుల్ షా నిర్మాణం వహించారు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com